
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 04, ఆగష్టు 2025 16 పేజీలు



## నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే ప్రసక్తే లేదు

డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

2వ పేజీలో...

# రాణా పీఠం.. నాయకుల చుట్టూ..

# ప్రదక్షిణం




## పొలిటికల్ చేతుల్లోనే పోస్టింగ్‌లు

- 'ఎస్‌హెచ్'వో కావాలంటే ఆశీర్వాదం తప్పనిసరి
- అసలైన అర్హుల పరిస్థితి ఏంటి..?
- ఇచ్చింది సంపాదించుకునేలోపే ఏసీబీ దాడులు
- ఫిర్యాదు చేయాలంటే జంకుతున్న జనం..!!
- గతంలో జరిగినట్లే ఇప్పుడు కాపబులిటీ ప్రకారమే పోస్టింగ్‌లు ఇవ్వాలి
- ఉన్నతాధికారుల చేతుల్లో పోస్టింగ్ అవకాశం ఇవ్వాలి
- అప్పుడే అసలైన అర్హులకు న్యాయం...

**కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:**

"పదవులు కావాలన్నా... ప్రమోషన్‌లు, బదిలీలు కావాలన్నా.. రాజకీయంగా ఎదగాలన్నా.. మంచి పోస్టింగ్ కావాలన్నా ఇలా దేనికైనా సరే లంచం ఇచ్చుకుంటే చాలు ఖచ్చితంగా... ఉన్నతాధికారుల ఆశీర్వాదం వారిపై ఉంటుంది... విధి నిర్వహణలో తాను ఉద్యోగోన్నతి పొందాలంటే పై అధికారులను ప్రసన్నం చేసుకోవాల్సిందే... అయితే ఇవన్నీ రాజకీయ నాయకులు, ప్రభుత్వ అన్ని శాఖల్లో జరిగేవి... కానీ ఇప్పుడేంటే ఇందుకు విరుద్ధంగా జరుగుతోందని అనుకుంటున్నారా... అదేనండి ఇప్పుడు అన్ని శాఖలతో పాటు పోలీస్ శాఖలో కూడా ఇదే తంతు కొనసాగుతోంది. రాణా పీఠం కావాలంటే ఖచ్చితంగా ప్ర'దక్షిణం' చేయాల్సిందే అంటూ

16 లో..



2 లో..

# ఇసుక అక్రమాల్లో సర్కార్‌కి..

# మరో దెబ్బ

- టిఎస్‌ఎండిసి పై "ఎన్‌జిటి" తాజా ఆంక్షలు
- యంత్రాల వినియోగంపై ఆగ్రహించిన ట్రిబ్యునల్
- "స్టే" నిబంధనలు ఎలా ఉల్లంఘిస్తారని నిలదీత
- కేంద్ర ప్రభుత్వానికి నోటీస్‌లు
- పర్యావరణ విఛ్ఛిన్నంపై ఆందోళన
- తక్షణం విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశం
- ప్రభాతవార్త కథనాలతో కదిలిన తేనెతుట్టె

**చర్ల/ప్రభాతవార్త**

సీతమ్మసాగర్ బహుళార్ధ సాధక ప్రాజెక్ట్ ముంపులో తెలంగాణా సాగిస్తున్న ఇసుక తవ్వకాల్లోని నిబంధనల ఉల్లంఘనలను ఎన్‌జిటి తూర్పారబట్టింది. మడకం చిట్టిబాబు అనే గిరిజన పౌరుడు., చెన్నయ్ బెంచ్‌మీద ఒరిజినల్ అప్లికేషన్ (ఓఎ) నెంబర్: 94/2025 ద్వారా గోదావరినదీ గర్భంలో యదేచ్ఛగా ఇసుకని తవ్వేసి పట్టుకుపోతున్నారంటూ ఫిర్యాదు చేసిన నేపథ్యంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీవ్రంగా స్పందించింది. జస్టిస్ పుష్పాసత్యనారాయణ, ఎక్స్‌పర్ట్ సభ్యులు సత్యగోపాల్ కొర్లపాటిల కోరం దీనిపై విచారణకు ఆదేశించింది. అందులోని అంశాలిలా



16 లో..

## ప్రపంచ తెలుగు మహాసభలో గద్దర్‌కు పూర్ణకుంభ పురస్కారం

మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్

**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 3 ప్రభాతవార్త:**

ప్రతిష్టాత్మకంగా జరగనున్న ప్రపంచ తెలుగు మహాసభల్లో తెలంగాణలోని గద్దర్ కు పూర్ణకుంభ పురస్కారాన్ని అందజేస్తామని మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ వెల్లడించారు. ఆదివారం ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఆంధ్ర సారస్వత పరిషత్, వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో మూడో ప్రపంచ తెలుగు మహాసభల సన్నాహక సమావేశం కవి సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వెయ్యి మందికి పైగా కవులు తెలుగు భాషకు నీరాజనం పలుకుతారని తెలిపారు నందమూరి తారక రామారావు వేదిక ద్వారా మహాకవులకు పూర్ణకుంభ పురస్కారాలు అందజేస్తామన్నారు సినారె

## ఇసుక అక్రమాల్లో సర్కార్‌కి మరోదెబ్బ

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉన్నాయి. ఎన్విరాన్‌మెంట్ కండిషన్ 7 కింద కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖ నదీ తీరాల్లో ఇసుక తవ్వకాలకోసం కేవలం మనుషులతోనే పనులు చేయించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ యంత్రాలను వాడరాదని ఖచ్చితమైన నిబంధన విధించిందని బెంచ్ వ్యాఖ్యానించింది. ఐతే పైన పేర్కొన్న బ్యారేజ్ ముంపులో యదేచ్ఛగా భారీ యంత్రాలతో ఇసుక తవ్వకాలు పెద్దఎత్తున సాగిపోతున్నట్లు పిటిషనర్ మడకం చిట్టిబాబు ఫొటోలు, వీడియోలు బెంచ్‌కి సమర్పించారని, ఇది పర్యావరణ విఘాతానికి పెను ప్రమాదమని బెంచ్ పరోక్షంగా ఆందోళన వ్యక్తం చేసింది. భూగర్భజలనిధులకు విఘాతం కలుగకుండా మాత్రమే తవ్వకాలు ఉండేందుకు 15మీటర్ల షరతుతో పాటు రివర్‌బెడ్ నుంచి కూడా అనేక ఆంక్షలున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందువల్ల జాగ్రత్తగా ఉండాలని, ఎట్టిపరిస్థితుల్లోనూ యంత్రాల వినియోగాన్ని అనుమతించరాదని, ఇసి "స్టే" నేపథ్యాన్ని మరచిపోరాదని, ఒకవేళ ఇవేమీ పట్టించుకోకుండా మీ దారిన మీరే పోతానంటే జరగబోయే తదుపరి పర్యవసానాలకు (రిస్క్) మీరే బాధ్యులవ్వడమే కాకుండా, పెద్దఎత్తున పెనాలిటీలూ చెల్లించాల్సిన దుస్థితిని ఎదుర్కొంటారని తెలంగాణా స్టేట్ మినరల్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ వారిని ఎన్‌జిటి ఈ ఆర్డర్‌లో హెచ్చరించడం గమనార్హం.

అసలు క్షేత్రస్థాయిలో ఏం జరుగుతున్నదో సమగ్ర విచారణ నిర్వహించి, నాల్గువారాల్లో తమకు నివేదిక సమర్పించాలని ఈ ఓఎ లోని 4,5 రెస్పాండెంట్స్‌ని ఆదేశిస్తూ, ఉత్తరోత్రా ఎలాంటి యంత్రాల వినియోగం ఉండరాదని స్పష్టం చేశారు. కాగా ఈ అక్రమ తవ్వకాలపై ప్రభాతవార్త వరుస కథనాలను అందించిన విషయం పాఠకులకు గుర్తుండే ఉంటుంది. ఐతే ట్రిబ్యునల్ తాజా ఆదేశాలను వీళ్ళు గౌరవిస్తారో లేక వీళ్ళపని వీళ్ళు చేస్తారో ఓ కన్నేసి ఉంచాల్సిందే.

# నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే ప్రసక్తే లేదు

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**

**కృష్ణ, గోదావరి జిల్లాల వినియోగంలో గత పాలకుల వైఫల్యం..**

**బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం అన్ని దశలలో అడ్డుకుంటుంది..**

**22 వేల 500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు..**

**95 లక్షల రేషన్ కార్డులు, 51 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం అమలు**




**ముదిగొండ, ప్రభాతవార్త ఆగస్టు 03:**

కృష్ణా, గోదావరి నదులలో నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే ప్రసక్తే లేదనిడిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం మధిర నియోజకవర్గం ముదిగొండ మండలంలో పర్యటించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి. లక్ష్మీ ౖ లతో కలిసి కమలాపురం గ్రామంలో 10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థం గల గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రైతులు, ప్రజలనుద్దేశించి మాట్లాడారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో 5 లక్షల 91 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ సామర్థం ఉంటే, గత 20 నెలల కాలంలో గిడ్డంగుల సంస్థ ద్వారా 10 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల సామర్థం గిడ్డంగుల నిర్మాణానికి కృషి చేస్తున్నామని అన్నారు. సకాలంలో సాగు నీటి సరఫరా, రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక కార్యక్రమాలు అమలు చేయడం వల్ల దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి మన రైతులు సాధించారని అన్నారు. నాగార్జున సాగర్ టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీటి ఇబ్బంది వల్ల మనం నష్టపోతున్నామని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం వల్ల నాగార్జున సాగర్ నిండదని, దీని వల్ల ఖమ్మం జిల్లా రైతాంగం నష్ట పోతుందని అన్నారు. గత పాలకులు కృష్ణ, గోదావరి నదులపై ప్రాజెక్టు కట్టలేదని అన్నారు. కృష్ణాపై జూరాల, కల్వకుర్తి, బీమా, నెట్టంపాడు, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తి చేశాయని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా పెండింగ్ పెట్టారని డిప్యూటీ సీఎం విమర్శించారు. ప్రతి రోజూ 13 టీఎంసీల నీరు శ్రీశైలం ప్రాజెక్ట్ పై భాగం నుండి రాయలసీమకు లిఫ్ట్ చేసేలా వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా చేస్తుందని, ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 30 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని అన్నారు. గోదావరి నదిపై ఎస్సారెస్పీ, శ్రీపాద ఎల్లంపల్లి, దేవాదుల ప్రాజెక్టులను నిర్మించామని ఖమ్మం జిల్లాలో రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల పనులు చేపట్టామని అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు క్రింద తుమ్మిడి హట్టి నుంచి ఎల్లంపల్లి నీళ్ళు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్ చేస్తే గత పాలకులు వాటిని నిరక్ష ్యం చేశారని, కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఒక చుక్క నీళ్ళు ఇవ్వలేదని అన్నారు. గత బీఆర్ఎస్ హయంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తే నీళ్ళు క్రిందికి వెళ్ళేవి కాదని అన్నారు. రాజకీయ విమర్శలకు తావు లేకుండా బనకచర్ల ప్రాజెక్టును అందరం వ్యతిరేకించాలని అన్నారు. సముద్రంలో పోతున్నాయని ప్రాజెక్టు కట్టుకుంటే తర్వాత నీటి పంపిణి సమయంలో నీటి కేటాయింపులు లభిస్తాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని దశలలో బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకిస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి బయటకు రాకుండా ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని అన్నారు. ప్రజల నీటి హక్కులు కాపాడే బాధ్యత పాలకులపై ఉందని, తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి సమర్ధవంతంగా వాదనలు వినిపించడం వల్లే బనకచర్ల ప్రాజెక్టుకు బ్రేక్ పడింది అని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ నాయకులు, మంత్రి లోకేష్ తెలివిగా మాట్లాడుతున్నారని, మా ప్రాజెక్టులను పూర్తి చేసిన తర్వాత వరద నీటిలో తెలంగాణ నీటి నిల్వ అవసరాలు తీర్చిన తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ప్రాజెక్టుల నిర్మాణంలో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఖమ్మం జిల్లాలో 7 మండలాలు లేకుండా విభజన చట్టం జరిగిందని, ఆర్డినెన్స్ ద్వారా 7 మండలాలను ఏ.పి. లో కలుపుతుంటే స్పందించలేదని అన్నారు. చుక్క నీటి వాటాను కూడా తెలంగాణ రాష్ట్రం వదులుకోవడానికి సిద్ధంగా లేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రాష్ట్రంలో 95 లక్షల పేద కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, వీరికి పది లక్షల రూపాయల పరిమితి గల ఆరోగ్యశ్రీ కార్డు కూడా అందుబాటులోకి వచ్చిందని అన్నారు. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ముదిగొండ మండలంలో 84 శాతం ఇండ్లకు గృహ జ్యోతి పథకం అమలు అవుతుందని అన్నారు.మానవీయ కోణంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, 22 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. ఎస్సి ఎస్టి, మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేలా 104 యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రుణాలు మహిళలకు అందిస్తామని అన్నారు. కమలాపురం గ్రామంలో చేపట్టిన గోదాముల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాల జారీ చేశారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 10 కోట్ల రూపాయలతో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థంతో గోదాముల నిర్మాణానికి డిప్యూటీ సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమని అన్నారు. గోదాముల ద్వారా రైతులు పండించే వరి, ఇతర పంటల స్టోరేజీ సమస్య తీరుతుందని అన్నారు. ఉగాది నుంచి ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తున్నదని అన్నారు. 500 రూపాయల బోనస్ వల్ల వరి ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి గోదాములు ఖమ్మం జిల్లాలో చాలా అవసరం పడతాయని, మరింత విస్తరణ దిశగా ప్రణాళికలు తయారు చేస్తామని అన్నారు. ముదిగొండ చుట్టు పక్కల రైతులకు ఈ గోదాములు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ..వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి. లక్ష్మీ ౖ మాట్లాడుతూ రాష్ట్రంలో 51 సొంత గోడౌన్ లు ఉన్నాయని, దీంతో పాటు స్టోరేజ్ కోసం ప్రైవేట్ గోదాంలను కూడా వినియోగిస్తున్నా మని అన్నారు. ప్రతి జిల్లాలో అదనంగా గోదాం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. డిమాండ్ ఉన్న చోట వెంటనే భూ కేటాయింపులు చేసుకొని అదనపు వేర్ హౌసింగ్ నిర్మిస్తున్నామని అన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం పెదమండవ గ్రామం ఎస్సీ కాలనీలో 58.50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అబ్దుల్ అలీమ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, మాజీ జెడ్పిటిసి బుల్లెట్ బాబు, ముదిగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, ప్రజలు, సాంస్కృతిక సారథి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు సవాలు విసరడం సిగ్గుచేటు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

20 ఏండ్ల నుండి రాజకీయం చేస్తూ కనీసం వార్డ్ మెంబర్ గా, కౌన్సిలర్ గా, ఎంపిటిసిగా గెలవని చిన్న నాయకుడు జువ్వాడి కృష్ణరావు రాష్ట్రంలోనే ముఖ్యమైన 150 మంది ప్రజాప్రతినిధుల్లో ఒకరైన ఎమ్మెల్యే సవాల్ కి పిలవడం సిగ్గుచేటని టిఆర్ఎస్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, మాజీ ఎంపీపీ తోట నారాయణ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు లు అన్నారు. కోరుట్ల మండలం అయిలాపూర్ రైతువేదికలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండల నాయకులమైన మేము మీ రేవంత్ రెడ్డి ని సవాల్ కి పిలిస్తే ఎలా ఉంటదో.... కృష్ణరావు కూడా ఎమ్మెల్యే డా.సంజయ్ గారిని సవాల్ కి పిలవడం అదేవిదంగా ఉందని ఎద్దేవా చేశారు. సవాళ్లు బంద్ చేసి కోరుట్ల ప్రజలు అయిదు సార్లు ఎందుకు ఓడగొట్టిన్రో ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో యూరియా కొరత ఉందన్న విషయం వాస్తవమని, అధికారంలో ఉండి రైతులకు మేలు చేయాలి తప్ప, ప్రతిపక్ష నాయకులని రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవడం తగదన్నారు.. మీరు ఎంత రెచ్చగొట్టిన మేము ప్రజలపక్షాన ఉంటం తప్ప నీ లాంటి చిన్న స్థాయి నాయకుల మాటలు పట్టించుకోమన్నారు. ధర్మపురి వాసి అయిన జువ్వాడి కృష్ణరావుకు అయిదు సార్లు ఓడగొట్టిన కోరుట్ల నియోజవకవర్గ ప్రజలంటే ఈర్ష అని, అందుకే ప్రశాంతంగా ఉన్న కోరుట్లలో అలజడి సృష్టిచాలని కుట్ర చేస్తున్నారన్నారు. తాము ప్రెస్ మీట్ని పోలీసులు అడ్డుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

### రెస్టారెంట్లు టిఫిన్, చికెన్ సెంటర్లలో తనిఖీలు.. జరిమానాలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు టిఫిన్, చికెన్ సెంటర్లు లో తనిఖీలు నిల్వ ఉంచిన పదార్థాలు, నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు చికెన్ సెంటర్లు, టిఫిన్ సెంటర్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ నిలువ ఉంచిన పదార్థాలు ను స్వాధీనం పరుచుకొని సుమారుగా రూ. 13వేల 500 జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉదేశించి మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలన్నారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందిం చాలని తెలిపారు. లేనిచో ఎస్డబ్ల్యూఎమ్ 2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు బాలే అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు మధు, రాహుల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది , రమేష్,హేమంత్, జవాన్ రమేష్, రాజేష్ పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను సందర్శించిన మేడిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలంలోని కాచారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బర్ల సాయమ్మ, ఒడ్డెవెని జల, మ్యాకల లక్ష్మి ్మ, బత్తుల జల, నీరటి అమృత లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పక్క ఇల్లు కోసం గత కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నామని, ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయ్యిందన్నారు. మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి కాచారం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆదివారం మండల నాయకులతో కలిసి సందర్శించి ఇల్లు నిర్మాణాన్ని పరిశీలించి పలు సూచనలిచ్చారు. ఈకార్యక్రమంలో మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, ఎస్సి సెల్ అధ్యక్షులు మేధారి లాజర్, మండల మహిళ విభాగం అధ్యక్షురాలు మేధారి లక్ష్మి ్మ రాజన్న, ప్యాక్స్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉరుమడ్ల నర్సయ్య, గడ్డం జలంధర్ రెడ్డి, ముస్కెం జలంధర్ గౌడ్, మరిపెల్లి స్వామి గౌడ్, శ్రీపతి దామోదర్, వేముల లింబాద్రి, మునుగురి గణేష్, అంగడి ఆనంద్, డప్పు ప్రేమ్ సాగర్, దేశెట్టి గంగాధర్, బర్ల గంగాధర్, బడుగు పోచయ్య, బడుగు నర్సయ్య, పనుగంటి రాజేష్, బర్ల అనుదీప్, దేశెట్టి రాజేందర్, ఆర్మూరి రాజేష్, మ్యాకల రాజు, మెండు ప్రవీణ్, వేములవాడ మధు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. .

## సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాకు చెందిన ఎనమిది మంది లబ్బిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 1,60,000/ రూపాయలు విలువగల చెక్కులను ఈరోజు జగిత్యాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ,మాజీ పాక్స్ ఛైర్మన్ సాగి సత్యం రావు, వొళ్ళెం మల్లేశం, అల్లాల ఆనంద్ రావు,వొళ్ళాల గంగాధర్, దయ్యాల మల్లారెడ్డి, కోరుకంటి రాము, కుడిక్యాల సర్వేశ్వర్ ,తేలు రాజు,ఆరవెల్లి లక్మన్,పులి మల్లేశం గౌడ్,బుర్ర శ్రీధర్ గౌడ్, అస్గర్ మహమ్మద్ ఖాన్ , గోడిసెల సిద్ధార్థ్ గౌడ్,గంగిపెల్లి వేణుమాధవ్, తుమ్మ గంగాధర్,గంగిపెల్లి శేకర్,నీలి ప్రతాప్,గంగిపెల్లి పవన్ కుమార్,గాజుల శ్రీనివాస్, , చెట్టె రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య..



**కూసుమంచి, ఆగస్టు3 (ప్రభాతవార్త) :**

రోడ్డు ప్రమాదంలో గాయపడి, కుటుంబానికి భారంగా మారానని మనస్థాపం చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై నాగరాజు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి...పాలేరు గ్రామానికి చెందిన సాయిని మహేష్ (26) ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అప్పటినుంచి ఏమీ పనిచేయకుండా ఇంటిలోనే ఉంటున్నాడు. ఏమీ పనిచేయకుండా ఇంటిలోనే ఉంటూ, కుటుంబానికి భారంగా మారానని మనస్థాపం చెందిన మహేష్ ఆదివారం ఉదయం సుమారు 8:30గంటల సమయంలో తాను నివాసం ఉంటున్న ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మహేష్ తండ్రి నరసయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

### కుక్కర్‌పేలి యువతికి గాయాలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**





దుమ్ముగూడెం మండల పరిధిలోని చెరుపల్లి గ్రామంలో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు కుక్కర్‌పేలి ఒక యువతికి తీవ్ర గాయాలు అయ్యాయి. చెరుపల్లి గ్రామానికి చెందిన రేసు రాధిక అనే యువతి ఇంటి వద్ద వంట చేసే క్రమంలో అకస్మాత్తుగా కుక్కర్ పేలడంతో కుక్కర్‌లో ఉన్న వేడి నీళ్ళు మొఖంపై, చేతులపై పడి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఆమెను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

### నలుగురు వ్యక్తులు అరెస్ట్

**- బంగారు ఆభరణాలు స్వాధీనం**

**దమ్మపేట రూరల్ ఆగస్ట్ 3 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మొద్దులగూడెం క్రాస్ రోడ్ వద్ద నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం మొద్దులగూడెం క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించడంతో వారిని పంచుల సమక్షంలో విచారించగా మండల పరిధిలోని బాలరాజు గూడెం గ్రామంలో ఒక ఇంటిలో కొమ్మనబోయిన సీతారాములు దొంగిలించిన సొమ్మును ఆటోలో సత్తుపల్లి నుండి జంగారెడ్డిగూడెం వైపు వెళుతుండగా అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 92 గ్రాముల బంగారు ఆభరణాలు,నాలుగు సెల్ ఫోన్లు, ఆటోను సీజ్ చేయడం జరిగిందని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. మరొక ముఖ్యమైన నిందితుడు కోమ్మన బోయిన సీతారాములు పరారీలో ఉన్నాడని విచారణ కొనసాగుతుందని తెలిపారు. నలుగురు వ్యక్తులను రిమాండ్ తరలించామన్నారు.



## భూక్య లాల్ సింగ్ నాయక్ ధన్యజీవి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

**- మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్**

పాల్వంచ టౌన్, ఆగస్టు 3 - ప్రభాతవార్త:



మండలంలోని పాండురంగాపురం గ్రామంలో భూక్య లాల్‌సింగ్ నాయక్ స్మారక విగ్రహం ఆయన కుమారులు హుస్సేన్ నాయక్, హేమల్లీ గోవింద్ అమల. మోహన్, సంధ్య రమేష్ రాథోడ్ లీలా, కుమార్తెలు శాంతి, సావిత్రి, చంద్య దారావత్, మాలోత్ హరి ఏర్పాటు చేసారు, ఈ సందర్భంగా నూతన స్మారక విగ్రహం సీపీఐ కార్యదర్శి సాబీర్ పాషా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు లెనిన్ రాథోడ్ ఆధ్వర్యంలో ఇల్లందులపాడు తండా, ప్రాథమిక పాఠశాల పాండు రంగాపురం, జిల్లాపరిషత్ పాఠశాల పాండురంగాపురం విద్యార్థులకు భూక్య లాల్ సింగ్ గారి జ్ఞాపకంగా రమేష్ రాథోడ్ తనయుడు లెనిన్ రాథోడ్. అక్షయ రాథోడ్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పుస్తకం పంపిణీ సందర్భంగా రమేష్ రాథోడ్ మాట్లాడుతూ... చదువు మాత్రమే మన జీవితం మార్చగలదు అనీ, మీ జ్ఞాన సంపద అభివృద్ధినీ కాంక్షిస్తూ పుస్తక పంపిణీ చేసినట్లు అయన కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయక్, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, గ్రీన్ ఎర్త్ సొసైటీ అధ్యక్షులు బాలినేని సత్య నారాయణ, జాలే జానకీ రెడ్డీ, బానోత్ భరత్ నాయక్, పూసల విశ్వనాథం, మార్గం అంకయ్య, చిన్న వెంకట్రా మయ్య, మనువళ్ళు, మనువరాళ్ల రాజేంద ర్, విజయ, జితేంద్ర. మహీందర్,సాయి ప్రకాష్, సాయి దీపికా, లెనిన్ రాథోడ్, అక్షయ రాథోడ్, శ్యామ్ మాలోత్, గోవర్ధన్, రవి, సందేశ్, లోకేష్, మాజీ మాజీ ఎంపీటీసీ మాలోత్ రామనాథం , మాలో త్ నాగేశ్వరరావు,సంతోష్. బాలకృష్ణ సపవట్ బాలకృష్ణ, శ్రీనివాస్ బాధవత్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.






## పాత సూరారంలో ముత్యాలమ్మ, గంగమ్మ తల్లి దేవాలయాల నిర్మాణం

**- బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో విగ్రహాల ఊరేగింపు**

**- పూజల్లో పాల్గొన్న కొత్వాల, కాంగ్రెస్ నాయకులు**

పాల్వంచ టౌన్, ఆగస్టు 3 - ప్రభాతవార్త:



పాల్వంచ మండలం పరిధిలోని పాత సూరారం గ్రామంలో ఇటీవల ముత్యాలమ్మ తల్లి గంగమ్మ తల్లి దేవాలయాలను నిర్మించారు. ఆదివారం నుండి మంగళవారం వరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు జరగనున్నాయి. ఆదివారం బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి గంగమ్మ తల్లి విగ్రహాలతో పాటు ఇతర విగ్రహాలను పాత సూరారం గ్రామంలో అట్టహాసంగా ఊరేగించారు. గ్రామంలో హోమం పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగిన పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాపర్తి వెంకటాచారి, నిర్వాహకులు కూరాకుల వెంకన్న, లావుడ్య శ్రీను, బానోత్ లచ్చిరాం, బొల్ల కృష్ణ, జామ్లు,భూక్య బావ్ సింగ్, గుగులోతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వర స్వామికి వెండి వస్తువులను సమర్పించిన కొమర్రాజు వంశస్థులు

**- కొమర్రాజు కుటుంబ సభ్యులకు దేవస్థానం అధికారులు, సిబ్బంది, గ్రామస్తుల కృతజ్ఞతలు**

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 03(ప్రభాతవార్త):





అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలోని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారికి కొమర్రాజు వంశస్థులు వెండి వస్తువులను సమర్పించారు. ఖమ్మం పట్టణానికి చెందిన కొమర్రాజు కమలాదేవి కుటుంబీకులు లక్ష్మీనరసింహ ప్రవీణ్ చైతన్య సర్వేశ్ రామచంద్ర నవీన్ ప్రియాంక ఈశా నిఖిల్ లు విగ్నేశ్వర స్వామికి సుమారు 3 లక్షలు 25 వేలు రూపాయలు విలువగల (2 కేజీల 3 వందలు 6 గ్రాముల)వెండితో తయారు చేసిన సూర్య కిరీటం, శంకు చక్రములు, హస్తములు, అభయము హస్తం, లడ్డు హస్తం, తొండము, బొజ్జా, నామాలు కళ్ళు, మకర తోరణంను దేవస్థానం అధికారులు అర్చకులు సిబ్బందికి గ్రామస్తుల సమక్షంలో ఆదివారం అందజేశారు. దేవస్థానం మేనేజర్ పివి రమణ గ్రామస్తులు ఆలయ మర్యాదలతో కొమర్రాజు కుటుంబీకులను శాలవాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. అర్చకులు సత్యనారాయణ శర్మ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు ఇచ్చారు. కార్యక్రమంలో చైర్మన్ మల్లెల నరసింహారావు, సిబ్బంది సంపత్, సాయిరాం శర్మ, విజయ, గ్రామస్తులు పర్సా వెంకటేశ్వరరావు, గొళ్ళ పుల్లారావు, చింతం నరసింహారావు తదితర భక్తులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య 5వ వర్ధంతి

ప్రభాతవార్త వాజేడు :




మండల పరిధిలోని ఇప్పగూడెం గ్రామంలో భద్రాచలం మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య ఐదవ వర్ధంతి వేడుకలు ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి మాట్లాడుతూ భద్రాచలం ఎమ్మెల్యేగా సున్నం రాజయ్య నియోజకవర్గంలో పేదల పక్షాన పనిచేయడం కాకుండా నిస్వార్థంగా ప్రజలకు అండగా ఉన్నారని అన్నారు. కామ్రేడ్ రాజయ్యపోరాట యోధుడని పేదల కష్టాజీవుల ఆశజ్యోతి అని కొనియాడారు. పార్టీ తో సంబంధం లేకుంట ఎవరు వెళ్లిన వాళ్ళ సమస్యలు పరిస్కారం కోసం కృషి చేశారని, విద్య, వైద్య అమలుకు అలుపెరగని పోరాటం చేశారని, రహదారులు, విద్యుత్తు, రవాణా మరియు ఇతర సమస్యలు పరిస్కారం కోసం అసెంబ్లీ లో, అసెంబ్లీ బయట కొట్లాడిన మహా నేత అని అన్నారు. పోడు భూమి లకు హక్కు పట్టాలకోసం, ఇంటి జాగా ఇప్పించాలని ఎస్సీ, ఎస్టి సబ్ ప్లాన్ నిధులు జనాభా ప్రాతిపదికన ఇవ్వాలని పోరాటం చేసారని, బీసీలను లను జనాభా ప్రకారం బడ్జెట్ లో నిధులు కేటాయించాలని, బీసీలకు కూడా సబ్ ప్లాన్ చట్టం చేయాలనీ పోరాటం చేసిన గొప్ప నాయకుడాని వారు అన్నారు. రానున్న కాలం లో ఎర్రజెండాను పల్లె పల్లె కు తీసుకు వెళ్లి పెద ప్రజల పక్షాన పోరాటం చేయటమే రాజయ్య కు ఇచ్చే ఘనమైనా నివాళి అని అన్నారు ఈ కార్యక్రమం లో కారం నాగేశ్వరావు, పాయం కుమారి, మోడెం బాబురావు, కొర్స వెంకన్న, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న డీసీఎం పట్టివేత

**- కేసు నమోదు చేసిన పోలీసులు**

ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 3 :




అక్రమ ధనార్జనే ధ్యేయంగా, ఏ లాంటి అనుమతులు లేకుండా అక్రమంగా జంపన్న వాగు నుండి ఇసుకను డీసీఎం ద్వారా అక్రమరవాణా చేస్తూ పోలీసులకు చిక్కిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది ఎస్సై రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఇసుకఅక్రమంగా తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం ఉదయం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా , టీజీ 12 ఆర్ 4838 నెంబర్ గల డీసీఎం వాహనం ఇసుకను అక్రమంగా తరలిస్తుండడంతో పట్టుకొని వాహన డ్రైవర్ ఎండి జహీర్ s/o వహీద్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పట్టుకున్న వాహనాన్ని వే బ్రిడ్జి ద్వారా తూకం వేయించగా డీసీఎం లో 14 టన్నుల ఇసుక ఉందని దాని విలువ సుమారు 6000 రూపాయలు ఉంటుందని ఎస్సై తెలిపారు. గత కొంతకాలంగాజంపన్న వాగు నుంచి ఇసుకను అక్రమంగా రాత్రివేళల కూలీల ద్వారా డీసీఎం లోకి లోడింగ్ చేసి జహీర్ మరియు అతని బంధు అయినా సద్దాం హుస్సేన్ తో కలిసి హనుమకొండకు తరలించి లాభాలు గడుస్తున్నారన్నారు.. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఏ లాంటి అక్రమాలకు పాల్పడిన సహించే ది లేదని ,అక్రమార్కుల గురించి పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఐ నరేష్ ఆర్ఎస్ఐ అన్వేష్ ,కార్తీక్ పిసి అజయ్, విక్రమ్, హరీష్, ధ్రువ గోపి పాల్గొన్నారు.

## వాసవీ, వనిత క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం

పాల్వంచ టౌన్, ఆగస్టు 3 - ప్రభాతవార్త:




స్నేహితుల దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్, వనిత వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పెండ్యాల సతీష్ రోజాలక్ష్మి స్వగృహంలో ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకొని, ఆటపాటలతో కేరింతలతో ఉత్సాహంగా ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకొని గేమ్స్ ఆడారు. ఆడి,పాడి, స్వీట్స్ తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ నాయకులు చలవాది ప్రకాష్ పెండ్యాల రోజాలక్ష్మి, చలవాది రాజ్యలక్ష్మి, సంక రమ మాట్లాడుతూ... స్నేహం అనే మాధుర్యమునకు ఎంతటి తీయదనం కూడా సరిపోదు, స్నేహమే లేని జీవితం వృధా అని తెలియజేశారు. ప్రతి మనిషికి జీవితంలో ఖచ్చితంగా ఏది ఉన్నా లేకపోయినా, ఒక స్నేహితుడు, స్నేహితురాలు మాత్రం ఖచ్చితంగా ఉండాలంటేనే వారి జీవితంనకు సార్థకథ వస్తుంది అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, పెండ్యాల రోజాలక్ష్మి, ధారా నరసింహారావు, దారా శంకర్, వాసవి క్లబ్ వనితా క్లబ్ బాధ్యులు సంకా రమ, దార మాధవి, దొంతు మోనిక, నాగ శ్రీలత, గుబ్బ దుర్గ, నాగమల్ల కోటి, వంకదార ఇందిర, నెమలిపురి వనజ, దార పద్మ, మోహిని, తల్లాడ శ్రీనివాస్, దీప్తి, సౌజన్య, జూలూరి మణి, పాల్గొన్నారు.

## రామకృష్ణాపురం రైల్వే గేట్‌పై బ్రిడ్జి నిర్మించాలని వినతి...

**చింతకాని ప్రభాతవార్త ఆగష్టు 3:**

మండలం లోని రామకృష్ణాపురం రైల్వే గేట్ పై బ్రిడ్జి నిర్మించాలనికృషి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రవిచంద్ర వినతి పత్రం అందజేశారు ఖమ్మం లో ని వద్దిరాజు రవిచంద్ర నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా రామపురం టిఆర్ఎస్ నేతలు ఆదివారం కలిసినారు రామకృష్ణాపురం రైల్వే గేట్ వల్ల ప్రజలు ఎన్నో సంవత్సరాల నుంచి సంవత్సరాల నుంచి చాలా ఇబ్బందులు గురవుతున్నారని, అంతేకాకుండా విద్యార్థులు స్కూలుకి వెళ్లాలంటే గంటల తరబడి గేటు దగ్గర వేచి ఉండాల్సిన పరిస్థితిని ఉందని వినతి పత్రంలో పేర్కొన్నారు వెంటనే రవిచంద్ర స్పందించి రైల్వే జీఎం కి ఫోన్ చేసి రామకృష్ణాపురం 107 రైల్వే గేట్ బ్రిడ్జి ఎందుకు మంజూరు కావడం లేదు దానిపై ఆరాధిసి వెంటనే రైల్వే శాఖ మంత్రి కి రిప్రజెంటేషన్ రెడీ చేయమని తన సిబ్బందికి ఆదేశించారు... బ్రిడ్జి నిర్మాణం కొరకు వచ్చే



పార్లమెంటు సమావేశాల లో రైల్వే మంత్రిని కలిసి రామకృష్ణా పురం గ్రామానికి రైల్వే బ్రిడ్జి మంజూరు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ బి. ఆర్. ఎస్ యువజన విభాగం అధ్యక్షులు, మాజీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు గుండ్లపల్లి శేషగిరి రావు రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు ముఖ్య నాయకులు కురుగుంట్ల రవీందర్ రెడ్డి నాయకులు శ్రీనివాస్ శెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర

**ముదిగొండ ప్రభాతవార్త :**

రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం పిలుపుమేరకు అమరుల యాదిలో సామాజిక చైతన్యం కల్పించుటకు ఆగస్టు రెండో తారీకు నుండి 18 తారీకు వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నేలపట్ల సుదర్శన్, సహాయ కార్యదర్శి కొండం కరుణాకర్, పాల్గొన్నారు. దానిలోని భాగంగా మాట్లాడుతూ ధర్మ బిక్షం, తోట్ల మైసూర్, భైరు మల్లయ్య, వారి సేవలను యాది చేసుకొని వారు కల్లుగీత కార్మిక సంఘంలో ఎన్నో త్యాగాలు చేసి మంచి కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. ఆగస్టు 18 వ తారీఖున ముదిగొండ మండలంలోని అన్ని గ్రామాలను ఆటో



బైక్ ర్యాలీను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు మొక్క నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మరికంటి శ్రీనివాస్ రావు గౌడ్, గ్రామ పెద్దలు పయ్యావుల పుల్లయ్య, ప్రభావతి, నారాయణ, కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు.

## శీలం ఉపేందర్ దశదిశ కర్మలకు హాజరైన బిఆర్ఎస్ గ్రామ నాయకులు

**ముదిగొండ ప్రభాతవార్త:**



ముదిగొండ మండలంలోని బాణాపురం గ్రామం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన శీలం ఉపేందర్ దశ దిశ కర్మకు హాజరైన బిఆర్ఎస్ గ్రామ నాయకులు ఉపేందర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఉపేందర్ సేవలను పార్టీ ఎప్పుడూ మరవదని కుటుంబానికి నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు పచ్చ సీతారామయ్య, నెల్లూరి హనుమంతరావు, మరికంటి పిచ్చయ్య, దేవరపల్లి సత్తిబాబు, బండ్ల నారాయణ, పొట్ల బాబు, యర్ర శేషయ్య, నెల్లూరు మధు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిపి పెరిగిపోతోంది.. షుగర్ పేరుకుపోతుంది..

**- బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ వైద్య సేవలు సద్వినియోగించుకోండి**

**- ప్రముఖ జనరల్, బిపి, షుగర్ వైద్య నిపుణులు టి.పవన్ కుమార్**

**బోనకల్, ప్రభాతవార్త :**

జీవనశైలి జబ్బులైన బిపి, షుగర్ లు చాపకింద నీరులా వ్యాపించి వ్యాధి బారిన పడివారిలో బిపి పెరిగిపోతోంది అని.. షుగర్ పేరుకుపోతుంది అని... ప్రముఖ జనరల్ బిపి, షుగర్, కంటి వైద్య నిపుణులు టి పవన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో సిపిఐ సీనియర్ నాయకులు, అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం ప్రతినెల మొదటి ఆదివారం నిర్వహించే బిపి, షుగర్, కంటి ప్రత్యేక 59వ క్యాంపు ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్ మాట్లాడుతూ ఇంతకముందు పట్టణాల్లో ఎక్కువగా కనిపించిన బిపి, షుగర్ జబ్బులు ఇప్పుడు పల్లెల్లోనూ వ్యాపిస్తున్నాయని అన్నారు. ప్రతి నలుగురిలో ఒకరికి బిపి, 30 యేళ్ల నిండిన ప్రతి ఐదుగురిలో ఒకరికి షుగర్ ఉందంటే పరిస్థితి తీవ్రతను అంచనా వేయవచ్చని అన్నారు. గ్రామాల్లో 26 శాతం మంది, పట్టణాలలో 30 శాతం మంది బిపి బాధితులు, పల్లెలో 19 శాతం మంది, పట్టణాల్లో 24 శాతం మంది షుగర్



బాధితులున్నట్టు తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయని అన్నారు. ఈ స్థాయిలో బిపి, షుగర్ బాధితులుండటం అత్యంత ఆందోళన కలిగించే అంశమని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అవగాహన లేక కొందరు, నిర్లక్ష్యంతో మరికొందరు ఈ రెండు ప్రమాదకర జబ్బులను నియంత్రణలో ఉంచుకోలేక గుండెజబ్బులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాయామం లేక ఈ దుస్థితి అని, ఒత్తిడి కారణంగా ఈ జబ్బులొస్తున్నాయని అన్నారు. వ్యాయామం లేదు, దీనికి తోడు సరైన ఆహారమూ తీసుకోవడం లేదని అన్నారు. పిల్లలు ఎలక్ట్రానిక్ పరికరాల ప్రభావానికి లోనవుతున్నారని, దీని నుంచి బయటపడాలంటే వారిని క్రీడల వైపు మళ్లించాలని అన్నారు. పెద్ద వాళ్లు అయితే యోగా చేయాలని, శారీరక వ్యాయామం లేకుంటే చిన్నవయసులోనే ఈ జబ్బులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. 100 మంది పేషంట్లకు వైద్యులు టి పవన్ కుమార్ వైద్యసేవలందించగా, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఆర్ఎంపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు చేతుల మీదుగా మందులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆకెన పవన్, తోటపల్లి ఆనందరావు, చిల్లిమంత మధు, బానోత్ మురళి, క్యాంపు సహాయకులు యంగల గిరి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న జూనియర్ లైన్మెన్

**- 7 లక్షల సొత్తు అప్పగింత**

**మధిర ఆగస్టు 3 ప్రభాతవార్త :**

తాను వెళ్తున్న దారిలో అనుమానాస్పదంగా గుర్తించిన బ్యాగులో ఉన్న ఏడు తులాల బంగారం 20వేల నగదును పోలీసుల ద్వారా పోగొట్టుకున్న వ్యక్తికి అందజేసి నిజాయితీ చాటుకున్నాడు మధిర చెందిన విద్యుత్ శాఖ ఉద్యోగి జూనియర్ లైన్మెన్ దారెల్లి బాబురావు. వివరాల మేరకు, ఆదివారం మధిర పట్టణంలో విధి నిర్వహణలో భాగంగా కె.వి.ఆర్ హాస్పిటల్ వెనుక రోడ్లో వెళ్తున్న క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన బ్యాగును గుర్తించి తెరిచి చూశాడు. ఈ బ్యాగ్ లో 70 గ్రాముల బంగారం 20వేల రూపాయల నగదు గుర్తించి తక్షణమే విద్యుత్తుశాఖ అధికారులకు తెలియజేసి, మధిర పట్టణ సిఐ దోమల రమేష్ వద్దకు వెళ్లి జరిగిన విషయాన్ని వెల్లడించి బ్యాగును అప్పగించారు. లైన్మెన్ విద్యుత్ శాఖ సిబ్బందిని అభినందించిన సిఐ రమేష్ బ్యాగుకు సంబంధించిన యజమాని సమాచారాన్ని తెలుసుకునే ప్రయత్నం చేశారు. సదరు బ్యాగు హుజూర్నగర్ కు చెందిన తంగేళ్లపల్లి రవికుమార్ అనే వ్యక్తి శనివారం రాత్రి సిద్ధారెడ్డి బజార్లో ఉంటున్న బంధువుల ఇంటికి వచ్చిన క్రమంలో బ్యాగును పోగొట్టుకున్నట్లు గుర్తించారు. ఆయనను స్టేషన్కు పిలిపించి జూనియర్ లైన్మెన్ దారెల్లి బాబురావు,పట్టణ లైన్ఇన్స్పెక్టర్ రాజా రత్నం, లైన్మెన్ కోటేశ్వరరావు, అసిస్టెంట్ లైన్మెన్ క్రాంతి కిరణ్ తో కలిసి సదరు బ్యాగును నగదు ,నగల తో పాటు అప్పగించారు. సుమారు రూ.7 లక్షల విలువగల బంగారు వస్తువులు నగదును అప్పగించారు. బాబురావు నిజాయితీని మెచ్చుకొని మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో సిబ్బంది సమక్షంలో సి ఐ ఘనంగా సన్మానించారు...ఇదే క్రమంలో విద్యుత్ శాఖ వైరా డివిజన్ డీఈ బండి శ్రీనివాసరావు, ఏడీఈ ఎం. అనురాధ , మధిర పట్టణ ఏఈ ఎస్. అనిల్ కుమార్ మరియు ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది బాబురావుని అభినందించారు.



## చెరువులో పడి యువకుడు మృతి

**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 3 :**

గేద కోసం చెరువు లోకి వెళ్లి యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాలు మేరకు నాగులవంచ గ్రామానికి చెందిన తోటకూరి జగన్( 38 )అనే యువకుడు రోజు మాదిరిగానే పొలానికి గేదెలు తోలుకొని వెళ్లడం జరిగింది.. మేసుకుంటూ నీళ్ల కోసం చెరువు లోకి వెళ్ళింది ఈ క్రమంలో గేద చెరువులోకి దిగినా గెద ఎంతసేపటికి ఒడ్డుకు రాకపోవడంతో దానిని చెరువులో నుంచి బయటికి తోలుకొని వద్దామని జగన్ చెరువు లోకి దిగినాడని చెరువులో ఉన్న కోపంలోకి జారుకోవడంతో ఊపిరి అడగ చనిపోవడం జరిగిందని వారు తెలిపారు ఇట్టి మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరించారు

## ములుగు జిల్లా యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రమేష్ యాదవ్

**ప్రభాత వార్త వాజేడు :**

ములుగు జిల్లా యాదవ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా వాజేడు మండలం పేరూరు గ్రామానికి చెందిన నల్ల గాసి రమేష్ యాదవ్ ను రాష్ట్ర అధ్యక్షులు కూరాకుల నాగ భూషణం యాదవ్ నియమిస్తూ ఆదివారం నియామక ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ జాతి సమస్యలపై పోరాటం చేస్తానని జిల్లా లోని గొల్ల కురుమలకు ఏ కష్టం వచ్చినా ముందు వరుసలో నిలబడి సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని ఆయన తెలిపారు నా పై నమ్మకం తో ఈ పదవి ఇచ్చినందుకు జిల్లా గౌరవ అధ్యక్షులు నర్రావుల వెంకటేశ్వర్లు యాదవ్ కి జిల్లా అధ్యక్షులుకు రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఏష బోయిన సాంబయ్య యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ మధ్యాహ్నం భోజనాన్ని అభాసుపాలు చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు

-భోజనం బాగోలేదంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్
-ఉద్దేశ్య పూర్వకంగానే ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేయత్నం
- ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా, ఉన్నతాధికారులకు నివేదిక..?
-ఉపాధ్యాయులే వీడియో తీయడంపై సర్వత్రా విమర్శలు..
- భోజనం అద్భుతంగా ఉంది : ఎంఈవో

**కూసుమంచి, ఆగస్టు 3 (ప్రభాతవార్త) :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు సన్నబియ్యంతో కూడిన నాణ్యమైన మధ్యాహ్నం భోజనాన్ని అందిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వాన్ని సాక్షాత్తూ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడే అభాసుపాలు చేస్తున్న వైనం కూసుమంచి మండలంలో వెలుగు చూసింది. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలోని మధ్యాహ్నం భోజనం వంట ఏజెన్సీ నిర్వాహకురాలు లావణ్య ఆగస్టు 1న, శుక్రవారం విద్యార్థులకు భోజనం వండించింది. కొందరు విద్యార్థులు అన్నం రుచికరంగా లేదని, గుడ్డు సైతం సరిగా ఉడుకలేదని ఉపాధ్యాయులు అడుగుతుండగా చెబుతున్న వీడియోను స్వయంగా ప్రధానోపాధ్యాయుని సమక్షంలో, మరో ఉపాధ్యాయిని చిత్రీకరించి వాట్సాప్ ద్వారా బయటి వ్యక్తులకి పంపి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయించాడు. ఈ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశమైంది.

**-ఉపాధ్యాయులే వీడియో చిత్రీకరించడమేలా..!?**

ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, తోటి ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేస్తుండగా వారిలో కొందరిని దగ్గరకు చేర్చి ఒకరు వీడియో తీస్తూ, మరొకరు భోజనం ఎందుకు తిననంటున్నార్రా...? మంచిగా ఉడకలేదా...? సాంబారు కూడా బాగాలేదా...?మీకు నచ్చితేనే తినండి, లేదంటే పారబోయండని స్వయంగా ఉపాధ్యాయులే సూచిస్తున్నట్లుగా వీడియో చిత్రీకరించి సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేయడమేంటని బుద్ధిజీవులు ప్రశ్నిస్తున్నారు. బయటి వ్యక్తులు ఎవరైనా ఫోటో, వీడియో తీసినా వారించాల్సింది పోయి, ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ఏజెన్సీ నిర్వాహకురాలు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డిస్తుంటే సదరు ప్రధానోపాధ్యాయుడు మాత్రం ఉద్దేశ్యపూర్వకంగానే ఇందిరమ్మ ప్రభుత్వ ప్రతిష్టని దిగజార్చేలా వ్యవహరించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నాలుగు గోడల మధ్య చర్చించి, పరిష్కరించాల్సిన విషయాన్ని ప్రధానోపాధ్యాయుడే కావాలనే రచ్చకెక్కించినట్లుగా వీడియోలో మాట్లాడిన విధానాన్ని బట్టి ఇట్టే అవగతమవుతోంది. ఇదిలా ఉండగా ఈ వ్యవహారం పై ఇంటెలిజెన్స్ వర్గాలు అంతర్గతంగా విచారణ జరిపి, ఉన్నతాధికారులకు నివేదికను అందించినట్లు సమాచారం. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ అనుదీప్ సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది.

**-భోజనం రుచికరంగా చాలా బాగుంది**
**-మండల విద్యాధికారి రాయల వీరస్వామి**



సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియో పై స్పందించిన మండల విద్యాధికారి రాయల వీరస్వామి పాఠశాలను సందర్శించి గ్రామస్తులతో కలిసి మధ్యాహ్నం భోజనాన్ని ఆరగించి భోజనం రుచికరంగా ఉందని, గుడ్డు చాలా బాగుందని, భోజనం నాణ్యతలో ఎలాంటి లోపం లేదని స్థానికుల సమక్షంలో నిర్ధారించారు. కాగా భోజనం నాణ్యతతో, రుచికరంగా ఉన్నప్పటికీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించిన ప్రధానోపాధ్యాయుడి వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.



# తెలంగాణ 2వ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్‌లో ఎస్ఐ గంజి స్వప్నకు 3 మెడల్స్

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మూడో స్థానం



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** తెలంగాణ 2వ స్టేట్ మీట్‌లో 2025 పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మూడవ స్థానం లభించింది. ఈ పోటీలలో భద్రాచలం ఎస్సై గంజి స్వప్న 3 మెడల్స్ సాధించారు. (2 సిల్వర్ మెడల్స్, 1 బ్రాస్ మోడల్) క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా (రిటన్ టెస్ట్), ఫోరెన్సిక్ సైన్స్ (రిటన్ టెస్ట్), సైంటిఫిక్ అండ్ ఇన్వెస్టిగేషన్ (ఐఒ ఫోటోగ్రఫీ) లో పోటీలలో మెడల్స్ సాధించారు. అదేవిధంగా జూలై నెలలో వరంగల్ లో జరిగిన జోనల్ మీట్ లో ఎస్సై గంజి స్వప్న రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా అధికారులు పలువురు స్వప్నకు అభినందనలు తెలిపారు. స్టేట్ లెవెల్ లో 3 , జోన్ లెవల్ లో 2 మెడల్స్ సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా త్వరలో జరిగే నేషనల్ స్థాయి 69వ యూపీ నేషనల్ మీట్ లో ఎస్సై గంజి స్వప్న పాల్గొననున్నారు.



# తిరుమలాయపాలెం ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు

-పారదర్శకంగా సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయాలి
-సామాన్యుడు చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం
-సమాచార హక్కుల కమిషన్, పి వి. శ్రీనివాసరావు

**తిరుమలాయపాలెం, ఆగస్టు 03 (ప్రభాత వార్త):** తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ పి.వి. శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, డాక్టర్ కృపఉష డిప్యూటీ డిఎం హెచ్ వో, ఇతర అధికారులతో, ప్రజలకు రోగ నిర్ధారణ పరీక్షలు జరిపి అక్కడికక్కడే వైద్యం అందించాలని సూచించారు సిబ్బందితో డాక్టర్ చందు నాయక్ జరిగిన ఈ తనిఖీలో ఆరోగ్య కేంద్రంలోని పరిశుభ్రత, ఔషధ నిల్వలు, రోగులకు అందుతున్న సేవలు, వైద్య సిబ్బంది హాజరు తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కుల కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య హక్కు రాజ్యాంగపరమైన హక్కు. ప్రతి పౌరుడికి నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు తమ హక్కులను తెలుసుకొని పోరాడాలి అన్నారు. అలాగే, సాధారణ పౌరుడు ప్రభుత్వ సేవలపై ప్రశ్నించే హక్కు కలిగి ఉన్నాడని, ప్రజా వ్యవస్థలపై ప్రజల నిఘా తప్పనిసరి అని స్పష్టం చేశారు. తనిఖీ అనంతరం మండల ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కమిషనర్,. రికార్డులు, ప్రజల ఫిర్యాదుల ప్రాసెసింగ్, ఖాళీ పోస్టుల భర్తీ, మందుల సరఫరా వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు సేవలందించడంలో ఆలస్యం చేయవద్దని హెచ్చరించారు. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు కమిషనర్ పర్యటనపై హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి తనిఖీలు తరచుగా జరగాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, న్యూ డెమోక్రసీ నాయకులు కే నాగేశ్వరరావు, మేకల చంద్రశేఖర్, దోమల రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# కన్నులపండువగా రామయ్య కళ్యాణం



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహ వాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.





# కోయ భాష లిపిలోనే ఆహ్వానపత్రికలు

-ఐటిడిఏ పీవో బీ.రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త :** ఈనెల 9వ తేదీన ఐటీడీఏ కార్యాలయం ఆవరణలోని గిరిజన భవనంలో జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకల కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలు కోయ భాష లిపి తో తెలుగులో ముద్రణ చేసి తెలంగాణ రాష్ట్ర మంత్రుల చేత ఆవిష్కరణ చేయించి, తెలంగాణ రాష్ట్రంలోని మంత్రివర్యులకు, శాసనసభ్యులకు, కమిషనర్లకు, స్పెషల్ కార్యదర్శులకు, జిల్లా కలెక్టర్లకు, జిల్లాలోని అధికారులకు పంపిణీ చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆదివాసి గిరిజనుల గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అంతరించి పోకుండా అలాగే భాషా సంస్కృతిని నేటి యువత అవగాహన కల్పించుకునే ఉద్దేశంతో కోయ భాషను ప్రత్యేకంగా గుర్తించడంతో పాటు మరింత దగ్గరగా గిరిజనుల చెంతకు చేరువ చేయడానికి మరియు నేటి తరం గిరిజన యువతి యువకులు అర్థం చేసుకోవడం కోసం కోయ భాషలో ముద్రించడంతో గిరిజనులు వారి భాషను ప్రాచుర్యంలోకి తీసుకొని రావడానికి కంకణం కట్టుకొని ఆచరణలో పెట్టడానికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.



# జర్నలిస్టులకు సిపిఐ అండగా ఉంటుంది

**-సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**-సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన దండి సురేష్ ను సన్మానించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం**

**ఖమ్మం ఆగస్టు 3, ప్రభాత వార్త :**
జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు చేసే పోరాటాలకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు.ఇటీవల ఖమ్మం లో జరిగిన సీపీఐ పార్టీ 23వ మహా సభలో ఖమ్మం జిల్లా కార్యదర్శి గా దండి సురేష్ ను అ పార్టీ ఏకగ్రీవంగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీలోని తన స్వగృహంలో సురేష్ దంపతులను టియూ డబ్ల్యూయుజె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ల ఆధ్వర్యంలో జిల్లా కమిటీ తరపున దండి సురేష్ దంపతులకు శాలువా కప్పి, పూల బొకే అందజేసి ఘనంగా సన్మాంచి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.... గత నాలుగు దాశబ్దాల కాలంగా నమ్మిన పార్టీ సిద్ధాంతలకు అనుగుణంగా పని చేసిన దండి సురేష్ కు జిల్లా కార్యదర్శిగా



ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.జర్నలిస్టులు, బడుగు, బలహీన వర్గాల అపరిష్క ృత ప్రజాసమస్యలపై పోరాటలకు అండగా నిలవాలని ఆదినారాయణ కోరారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ... నిబద్ధతో పని చేసిన తనకు జిల్లా కార్యదర్శి బాధ్యతలను పార్టీ అధిష్టానం అప్పగించడం గర్వకారణం గా ఉందన్నారు. ఈ పదవి మరింత బాధ్యతను పెంచిందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడేందుకు పార్టీ అండగా ఉంటుందని అన్నా రు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె టీజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, 6టీవీ స్టాపర్ కలువకొలను హరీష్,, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యాలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, జిల్లా నాయకులు సాయి, పాశం వెంకటేశ్వర్లు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపురం రైల్వే గేట్ పై బ్రిడ్జి మంజూరు కొరకు కృషి చేస్తా

**-రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచం ద్ర**

**ఖమ్మం కార్పోరేషన్, ఆగస్టు 3 ,ప్రభాత వార్త :**
రామకృష్ణాపురం రైల్వే గేట్ పై బ్రిడ్జి నిర్మాణం కొరకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గారికి వినతిపత్రం అందించిన బిఆర్ఎస్ నాయకులు . ఖమ్మం లో ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి రామకృష్ణాపురం రైల్వే గేట్ వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలియపరిచి మా రామకృష్ణాపురం రైల్వే గేటు పై బ్రిడ్జి మంజూరు చేయవలసిందిగా విన్నవించాము. వెంటనే స్పందించి రైల్వే జీఎం కి ఫోన్ చేసి రామకృష్ణాపురం 107 రైల్వే గేట్ బ్రిడ్జి ఎందుకు



మంజూరు కావడం లేదు దానిపై ఆరాధిసి వెంటనే రైల్వే శాఖ మంత్రి కి రిప్రజెంటేషన్ రెడీ చేయమని తన సిబ్బందికి ఆదేశించారు. పార్లమెంటు సమావేశాల లో రైల్వే మంత్రిని కలిసి మీ రామకృష్ణా పురం గ్రామానికి రైల్వే బ్రిడ్జి మంజూరు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ బి. ఆర్. ఎస్ యువజన విభాగం అధ్యక్షులు, మాజీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు గుండ్లపల్లి శేషగిరి రావు రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు ముఖ్య నాయకులు కురుగుంట్ల రవీందర్ రెడ్డి రామకృష్ణాపురం గ్రామ శాఖ మరియు చింతకాని యువజన విభాగం అధ్యక్షులు పిన్నెల్లి శ్రీనివాస్ శెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ముత్యాలమ్మ బోనాలు

**ఖమ్మం కార్పోరేషన్ ,ఆగస్టు 3, ప్రభాత వార్త**



జూబ్లీపుర సారథి నగర్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో మ ు త్యా ల మ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కన్నం రమేష్ మాట్లాడుతూ... ప్రతి ఏటా మహిళలందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో ముత్యాలమ్మ గుడి సెంటర్ నందు గల దేవాలయానికి మేళతాళాలతో నృత్యాలతో బోనాలు తీసుకొని వెళ్లి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుందని అదేవిధంగా ఈ ఏడాది కూడా ముత్యాలమ్మ బోనాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటామని, ఎటువంటి అంటువ్యాధులు ఖమ్మం నగరంలో ప్రబలకుండా ముత్యాలమ్మ తల్లి కాపాడాలని ప్రార్థించడం ఆనవాయితీగా వస్తుందని వారు తెలిపారు. పిల్లలు పెద్దలు అంతా శ్రావణమాసంలో రెండవ ఆదివారం ముత్యాలమ్మ బోనాల పండుగలో పాల్గొని చెల్లించుకుంటారని తెలిపారు. కార్యదర్శి గోధుమల శ్రీనివాసరావు మాట్లాడుతూ .. ముత్యాలమ్మ తల్లిని అందర్నీ చల్లగా చూడాలని సంఘం తరఫున ప్రార్థిస్తామని, జూబ్లీ పుర సారధి నగర్ లోని గంగపుత్ర బెస్త కుటుంబాలన్నీ గత కొన్ని దశాబ్దాలుగా ఈ పండుగను ఐకమత్యంగా జరుపుకుంటున్నామని అమ్మవారి ఆశీర్వాదంతో ముందు కాలంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ, నగర అధ్యక్షులు చేతి కృష్ణ, మాజీ కౌన్సిలర్లు వంగాల వెంకట్, సింగం అంజయ్య , నాయకులు సోమనబోయిన కుమార్, చేతి శ్రీనివాస్, పిల్లి ఐలేష్, అంబటి రఘుబాబు, నరుగుల బలరాంశంకర్, సోమనబోయిన సత్యం, అంబటి నవీన్, లెల్లల ప్రవీణ్, కన్నం సందీప్, మైస కుమారస్వామి, తవిడబోయిన వీరేంద్ర పూజారి రాజు, పూస నరసింహారావు, కన్నం నరేందర్, మైస పృద్వి నవీన్ పిల్లి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# చిమ్మపూడిలో ఘనంగా వెంకట్‌రెడ్డి వర్ధంతి

**రఘునాథపాలెం, ఆగస్టు 3, ప్రభాత వార్త :**




ర ఘ ు నా ధ పా లె ం మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటేరు వెంకటరెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి అలాగే వారి స్తూపానికి ఖమ్మం మార్కెట్ 2చెర్మన్ హనుమంతరావు మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రఘునాధపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వాంకుడోత్ దీప్లానాయక్ ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు నర్సిరెడ్డి , ఎర్ర కర్ణాకర్ రెడ్డి ,కొటేష్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు పాపులు . మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు మద్యం దుకాణాల అనుమతుల కోసం గ్రామసభ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మద్యం దుకాణాల అనుమతి కోసం పెసా గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ములకపాడు గ్రామపంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ ప్రత్యేక పరిపాలన అధికారి అధ్యక్షతన పెసా గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ములకపాడుకు చెందిన ప్రజలు తప్పనిసరిగా హాజరై తమ అభిప్రాయాలను తెలపాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.




# గద్దర్ రెండో వర్ధంతి సందర్భంగా సి.డి ఆవిష్కరణ

**ఖమ్మం కల్చరల్ ఆగస్టు3 ప్రభాత వార్త:**



ప్రజాయుద్ధనౌక, భారత విప్లవోద్యమ ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన విప్లవ గాయకుడు గద్దర్ అన్న రెండవ వర్ధంతి సందర్భంగా ప్రజా గాయకుడు పాగి వెంకన్న తన స్వీయ రచనలో గద్దర్ అన్న యాదిలో పాగి పాట " అనే పాటల సీడిని ఖమ్మం నడిబొడ్డున అమరవీరుల స్తూపం సాక్షిగా ఆదివారం సాయ ంత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ పాటను " పాటతో పాగి " తన యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజలందరూ తిలకించవచ్చని సీనియర్ జర్నలిస్టు చిర్రా రవి, బహుజన నాయకులు గొంతేటి వీరభద్రం అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం నాయకులు లింగాల రవి కుమార్, ముత్తమాల ప్రసాద్, దేవి రెడ్డి విజయ్, దాసరి శ్రీను, తెలంగాణ సాంస్క ృతిక సారధి కళాకారులు కాల్వకట్ల జాన్, పరకాల అజయ్, బొమ్మెర ముత్యం, యంగల కుమారి, వెంకట్ నకిరికంటి, తమ్మి రవి, నలగాటి సుధాకర్ రావు, పెద్దపాక విజయ్, అద్దంకి నరసింహారావు, గుడిపల్లి పుల్లారావు, డోలక్ నరేష్, బీరెల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

# వెల్లి విరిసిన స్నేహ సుమం

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 3, ప్రభాత వార్త:**



ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కా ర్య క్ర మ ం లో విద్యార్థినీ విద్యార్థులు ఒ క రి కొ క ర ు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఫ్రెండ్షిప్ బ్యాండ్ ధరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి స్నేహం జీవితానికి ఒక మంచి తోడని, స్నేహమే జీవితం గా ఉండే స్నేహితులు ఒకరికొకరు ఎప్పుడు తోడై నేడే ఉంటారని ఆయన అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్నేహం అందులోను మంచి స్నేహం మనిషికి మంచి తోడని అందువలన మనిషి ఎప్పుడు సుఖాన్ని సుఖాన్ని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బీసీల అభ్యున్నతి పాటుపడతా

### -జిల్లా గ్రాంధాలయ చైర్మన్ పసుపూలేటి వీరబాబు



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 03ః

అన్ని రంగాల్లో బీసీలు ఎదగాలని, బీస కులాల అభ్యున్నతి కోసం పాటుపడతానని జిల్లా గ్రాంధాలయ చైర్మన్ పసుపూలేటి వీరబాబు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు బీసీ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో బీసీలను అన్ని రకాలుగా నిర్లక్ష్యం చేసి అణుగదొక్కే ప్రయత్నం చేసిందని అన్నారు. బీసీల ఆరాధ్యదైవం సీఎం రేవంత్‌రెడ్డి అని సామాన్య కార్యకర్త అయిన తనపై నమ్మకంతో జిల్లా గ్రంధాలయ చైర్మన్ పదవిని ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌కు, రాజ సభ సభ్యురాలు రేణుకా చౌదరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తొలుత మణుగూరుకు విచ్చేసిన వీరబాబాబుకు బీసీ సంఘం రాష్ట్ర, జిల్లా నేతలు గురిజాల గోపీ, సోమేశ్వరగౌడ్‌ల ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జీవీ, మణుగూరు మండల బీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుల జ్ఞాపకార్ధం రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 03 ః

అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా మణుగూరులో చనిపోయిన తమ స్నేహితుల జ్ఞాపకార్ధం శ్రీవాని కేతన్ స్కూల్ 1997-98 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ప్రభుత్వ ఏరియా అస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమూల్ శ్రీను, చందా మధు, ఇస్తారాకుల సంపత్, దూపకుంట్ల శ్రీను, సంతోష్, కుమారస్వామి,శ్యామ్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తులకు సంహరించవద్దు

### - ఇ బయ్యారం సిఐ వెంకటేశ్వరావు



పినపాక, ప్రభాతవార్త, ఆగష్టు 3:

మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో మండల వ్యాప్తంగా ఆదివారం ఇ బయ్యారం సి ఐ వెంకటేశ్వరావు,ఎస్సై సురేష్ వాహనాల తనిఖీలను ముమ్మరంగా నిర్వహించారు. మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి మండలంలోకి వచ్చే వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మావోయిస్టులు తమ ఉనికి కోసం ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా కట్టడి చేయాలనే లక్ష్యంతో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు.ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే అనుమానితులపైనా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. వారోత్సవాల నేపథ్యంలో మావోయిస్టులు ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడకుండా సరిహద్దుల్లోని పోలీస్‌స్టేషన్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నామని సిఐ వెంకటేశ్వరావు అన్నారు. అపరిచితులకు, అసాంఘిక శక్తులకు ఆశ్రయం కల్పించవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఇ బయ్యారం పోలీస్ సిబ్బంది, టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## జంపన్న వాగు పర్యాటకంగా అభివృద్ధికి అడుగులు,,,,!!

### - ఆదివారం జాతర నిండా కిక్కిరిసిన భక్తజనం..

### - జంపన్నవాగులో పర్యాటకుల పుణ్యస్నానాలు..

### - పర్యాటక కేంద్రంగా జంపన్నవాగుకు అభివృద్ధికి నిధులు..

### - గత జాతర సమీక్షలో తెలిపిన మంత్రి సీతక్క..



మేడారం ప్రభాతవార్త ఆగస్టు 03 :

మేడారం పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి అడుగులు వేస్తుంది. ఇరుగు,పొరుగుదేశాల పర్యాకులె కుండా పలు రాష్టాలనుంచి వాహనాలలో మేడారానికి వస్తున్నారు. బుధ,,గురు,శుక్ర,వారాలలోనె కాకుండా, ఆదివారం అయితె పట్టుజాలకుండా భక్తులు ఉంటారు. జంపన్నవాగులో మొట్లపై నల్లాలు పెట్టినప్పటికి వాగులొ దిగి పిల్లలు, పెద్దలు, మహిళలు, ముసలివాల్లు, అందరు దిగడంతొ వాగునిండా కిక్కిరిసిన భక్తులుస్నానాలు చేస్తున్నారు. జంపన్నవాగులోనే కాకుండా జాతరపరిసరాలలో కూడ ఉంటున్నారు, ఆర్టీసి వైజంక్షన్ చెట్లకింద, శివరాంసాగర్ సమీపం అడవిలొ, చిలకలగుట్ట వైపున, నార్లాపురం చింతలక్రాస్ లొ పర్యాటకులు వాహనాలను నిలుపుకుని విహరం చేస్తున్నారు పచ్చనిచెట్లు ఆహల్లాదమైన వాతావరణంలొ విహరి స్తున్నారు. ఈవర్షా కాలం మొత్తానికి వాగులొ నీల్లు నిలకడగ ఉంటాయి.భక్తులు స్నానాలకు అనుకూలంగా ఉంటుంది. కొత్తూరు కాజువే నుంచి చిలకలగుట్ట మూలదాక వాగుభక్తులకు అనుకూలంగా ఉంటుంది. అంతేకాకుండా నార్లాపురం చింతల క్రాస్ లొ కాజూవే వద్దవాగులొ భక్తులు స్నానాలు చేసెవిధంగా ఉంది అక్కడకూడ పర్యాటకంగా ఉంటుంది.

### - పర్యటకంగా జంపన్నవాగు అభివృద్ధి..!!

మేడారం సమీపంలొ ఎల్లకాలం ప్రవహిస్తున్న జంపన్నవాగులొ ఈసీజన్ లొ .వేలాదిమంది స్నానాలు చేస్తున్నారు. ఈవాగును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చోసెందుకు నిధులు మంజూరిచేశారు. పర్యాటకులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నారు. రూ 5 కోట్లను మంజూరిచేశారు. పనులు ప్రారంభించడమే ఆలస్యంగ ఉందంటున్నారు. పర్యాటకులకు వాగుమెట్లమీద బట్టలు మార్చుకునేందుకు తాత్కాలికంగ గదులు ఏర్పాటు, తాగునీతిసౌకర్యం, పారిశుద్యపనులు అధికారులు చేపట్టాలి. ప్రత్యేకశ్రద్ధ చూపాలి.

### - సీతక్క ప్రత్యేక దృష్టి తోనె,,,!!


మేడారాన్ని అభివృద్ధి చేసేందుకు మంత్రిసీతక్కప్రత్యేక దృష్టిపెట్టారు. జంపన్నవాగును అభివృద్ధి చేసేందుకు పటిష్టమైన చర్యలుచేపట్టారు, అదికారులను పురమాయించారు, కోట్లాదిరూపాయలను మంజూరిచేయించారు. అధికారులు పనులు చేపట్టడమె అలస్యంగా ఉంది.అదేవిధంగా ఊరట్టం కాజువే సమీపంలొ జంపన్నవాగులొ పనులు చేపట్టెందుకోసం రెండొ విడతలొ మరిన్ని నిధులను మంజూరిచేశారు, భక్తులు స్నానాలు చేసెందుకు మెట్లను 350 మీటర్లు దాక నిర్మించనున్నారు. దీంతొ జంపన్నవాగు శోభాయమానంగా మారనుంది.వచ్చె ఏడాది జనవరిలొ అత్యంతవైభవంగా నీర్వహించె మహజాతరకు ముందుగానే జంపన్నవాగును అభివృద్ధి చేయాలనె లక్ష్యంతొ అధికారులు తర్జన భర్జన పడుతున్నారు.




## బీటీపీఎస్‌లో సీటీ ఫెయిల్

### -యూనిట్-Iలో విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 03ః



మణుగూరులోని భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం( బీటీపీఎస్) లో ఆదివారం స్విచ్ యార్డ్‌లోని కరెంట్ ట్రాన్స్ ఫార్మర్(సీటీ) ఫెయిల్ అయ్యింది. దీంతో యూనిట్-1 ట్రిప్ కావడంతో విద్యుత్ ఉత్పత్తికి పూర్తిగా అంతరాయం ఏర్పడింది. ఈ సీటీ ఫెయిల్ అయిన వెంటనే చీఫ్ ఇంజనీర్ బి. బిచ్చన్న ఆధ్వర్యంలో ఇంజనీర్లు మరో సీటీని ఏర్పాటు చేసి యూనిట్-1లో విద్యుత్ ఉత్పత్తి కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

## హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డే

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 03 ః





మండలంలో ఆదివారం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పినపాక మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు నాయకులు, కార్యకర్తలు ఫ్రెండ్ షిప్ బ్యాండ్‌కట్టి స్నేహితుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు అధ్యక్షలు షేక్ మీరా హుస్సేన్ ఆధ్వర్యంలో ఫ్రెండ్ షిప్‌డే వేడుకలు నిర్వహించి పువ్వులు అందజేసి స్నేహితుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నాయకులు అందరూ ఒక్క దగ్గర కలుకుని స్నేహితుల దినోత్సవం వేడుకలు జరుపుకుని కెక్‌కట్ చేసి ఫ్రెండ్ షిప్ డే శుభాకాంక్షలు తెలిపారు.



# ఇల్లందు ఏరియాలో పర్యటించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్

**ఇల్లందు, అర్బన్, ఆగస్టు 3, ప్రభాతవార్త :**



సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్) చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాదావత్ వెంకన్న ఆదివారం ఇల్లందు ఏరియా లోని నూతన జే కే కోల్ మైన్ ప్రాజెక్ట్ కు సంబంధించిన స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు అక్కడ జరుగుతున్న పనులను జి.యం వి.కృష్ణయ్యని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సి.హెచ్.పి ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని, బొగ్గు రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, అలాగే బొగ్గు నాణ్యత సామర్థం పెంచే బొగ్గు



ఉత్పతి ఐయే లాగా చూడాలని అలాగే ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు మరియు రక్షణతో కూడిన ఉత్పత్తి, రవాణా చేయాలని అన్నారు. అనంతరం జి.యం కార్యాలయములో బాదావత్ వెంకన్న గారిని జి.యం వి.కృష్ణయ్య ఇతర అధికారులు ఘనంగా శాల్వ తో సత్కరించారు. తరువాత నూతన జే కే కోల్ మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన స్థలాలను పరిశీలించి రివ్యూ చేపట్టారు. నూతన ఓ. సి కి సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి బొగ్గు రవాణా జరిగేటట్లు చూడాలని ఏరియా జీఎం కు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో జే.కే కోల్ మైన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.కృష్ణ మోహన్ రావు, ఏజియం ఐ ఈ డి గిరిధర్ రావు, ఏరియా సేఫ్టీ అధికారి జాకీర్ హుస్సేన్, డీజియం పర్సనల్ అజీర తుకారాం, డీజియం(సివిల్) రవికుమార్, డీజియం(ఫైనాన్స్) మధు బాబు, వి.రామ మూర్తి, యస్.దిలీప్ కుమార్, కే.రామదాస్, ఆర్.సుధాకర్, అంజి రెడ్డి, వీరు నాయక్, నాగేశ్వర్ రావు, అధికారులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### ఫ్రెండ్షిప్ డే వేడుకలు

**ఇల్లందు టౌన్, ఆగస్ట్ 3, ప్రభాతవార్త:**



స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇల్లందులోని వ్యాపారవేత్తలందరూ కేక్ కట్ చేసి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ లు మాట్లాడుతూ స్నేహం ఒక విశిష్టమైన బంధమని, దీనికి ధనిక, పేద అనే తేడా ఉండదన్నారు. కుల, మత భేదాలను పట్టించుకోదని, బంధుత్వాన్ని మించినది స్నేహిత బంధం అని పేర్కొన్నారు. అనంతరం ఇల్లందు పోలీస్ స్టేషన్లో నూతనంగా ఎస్హెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించిన తాటిపాముల సురేష్ కుమార్ గౌడ్ను ఆర్యవైశ్య మహాసభ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పూల మొక్కను అందజేసి, ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నాగేశ్ కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, నాయకులు కండె రమేష్, అను, సైఫా రాజశేఖర్, తాటిపల్లి సుబ్బారావు, యెలుగూరి మధుబాబు, గందె సురేష్, కొప్పురావూరి భాస్కర్ రావు, చందా భద్రం, రాచర్ల వెంకటేశ్వర్లు, తేలుకుంట్ల రజినీకాంత్, గౌరిశెట్టి నగేష్, ఆకుల సతీష్, ఓరుగంటి పవన్, భోనగిరి రవి కిరణ్, నాగరాజు, యెలుగూరి సతీష్ కుమార్, సైఫా శ్రీనివాస్, తాటిపల్లి లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసి ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

**- డి.ఎస్.పి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసరాల పంపిణీ**

**గుండాల ఆగస్టు 3 ప్రభాతవార్త :**




పోలీస్ శాఖ నిరుపేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఇల్లందు డిఎస్పీ చంద్రభాను అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గారి ఆదేశాల మేరకు శంబునిగూడెం,శెట్టిపల్లి గ్రామాలలోని 100 పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను రాబిన్ హుడ్ అనే స్వచ్ఛంద సంస్థ సహాయంతో ఆదివారం కొమరారం పోలీసుల ఆధ్వర్యంలో డిఎస్పి చంద్రభాను, గుండాల సీఐ రవీందర్లు నిరుపేద ప్రజలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇల్లందు డిఎస్పీ చంద్రభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలను సందర్శినప్పుడు కొంతమంది పేదవాళ్ళు కనీస కుటుంబ అవసరాలకు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వారి వివరాలు సేకరించి స్వచ్ఛంద సంస్థల సహాయంతో బియ్యం, కందిపప్పు,గోధుమ పిండి వారికి అందజేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆదివాసి ప్రజలు తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. యువత గంజాయి, మద్యం, నిషేధిత తంబాకు వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు .కొంత మంది ప్రజలు వాహనాల డ్రైవింగ్ పై అవగాహన లేకుండా అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ మద్యం తాగి డ్రైవ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారనీ అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తెలిపినారు. ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. గతంలో కూడా మెడికల్ క్యాంపులు,దోమతెరలు పంపిణీ,దుప్పట్లు,సోలార్ లైట్లు,నిత్యవసర సరుకులు,యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా శంభుని గూడెం,శెట్టిపల్లి గ్రామ ప్రజలు పోలీస్ శాఖకు మరియు రాబిన్ హుడ్ స్వచ్ఛంద సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, కొమరారం ఎస్సై నాగుల్ మీరా, గుండాల ఎస్సై సైదా రవూఫ్, పోలీసులు రాబిన్ హుడ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

### జల్లేపల్లిలో ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

**తిరుమలాయపాలెం, ఆగస్టు 03(ప్రభాతవార్త) :**



తిరుమలాయపాలెం మండల పరిధిలో జల్లేపల్లి గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ బోనాల పండగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో బంధుమిత్రులు ఆడపడుచులు తీరొక్క వస్త్రాలంకరణలు, చేసుకొని ముత్యాలమ్మ బోనాలను అలంకరించి, ఎత్తుకొని ముందు నడుపుకుంటూ డప్పుల మోతలతో ఆడపడుచుల ఆటపాటలతో ఘనంగా అమ్మవారికి చెల్లించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భాష బోయిన వీరన్న, పోట్ల కిరణ్కుమార్, గాదరి బాబు, మస్తాన్, వెంకన్న, శ్రీను, రామకృష్ణ, వీరస్వామి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# అడవుల అభివృద్ధికి అటవి శాఖ చేయుత,,!!

**- కూలిన చెట్ల అవరణ అంతా అభివృద్ధి పనులు**

**- ప్రగతికి చేరతున్న మేడారం సమీప అడవులు**

**- ఆహర్నిశలు కృషి చేస్తున్న ఇద్దరు ఉన్నతాదికారులు, సిబ్బంది సేవలను అభినందిస్తున్న ఉన్నాతాదికారులు**

**- ఎనలేనివిధంగా ఎఫ్ఆర్ఓ అడవులపై దృష్టి**




**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 03 :**



అడవుల అభివృద్ధికి చేయుత నిచ్చేందుకు అటవీశాఖ చర్యలు చేపట్టింది. మేడారం సమీపంలోని అడవులు రెండెండ్ల కిందట ఇదే ఆగస్టు లో 30 తేదిన గాలి దుమారంతో కూడిన సుడిగాలి వచ్చి అడవులను కూల్చివేసిన విషయం విదితమే. అప్పటినుంచి అటవీశాఖ ఉన్నతాదికారులు ప్రణాళికలు రూపొందించారు. కూలిన చెట్లను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అభివృద్ధి పనులు చేపట్టారు. చెట్టను పెంచుటకు పటిష్టమైన పనులు చేస్తున్నారు. డి ఎఫ్ ఓ ,,,ఎఫ్ ,డి ఓ పర్యవేక్షనలో రేంజర్ సిబ్బందితో ఎల్లవేళల విధులను నిర్వహిస్తున్నారు. కూలినచెట్ల చుట్ల చుట్టు పెన్సింగు వేయించడం, చెట్లను పర్యవేక్షణ, పరశీలించుటకు, పెద్దది వాచ్ టవర్ ను నిర్మిస్తున్నారు. లక్షలాది రూపాయలను వెచ్చించి దీనిని ఏర్పాటు చేస్తున్నారు. అడవులు చిక్కబడి ఉన్నందున ఈ వాచ్ టవర్ ఎక్కిచూస్తె ఎటు 2, లేక 3 కిలోమీటర్ల దూరం పరిదిలో ఏమి జరుగుతున్నది. పరశీలించవచ్చును. అంతెకాకుండా అడవుల్లోని చెట్లమద్యలో దారులు, మాములు మట్టిరోడ్లను ఏర్పాటు చేస్తున్నారు,, ఈపనులను ఇద్దరు ఉన్నతాదికారులు పరశీలిస్తున్నారు, రేంజర్ ఎల్లవేళల విదులను నిర్వహిస్తు పనులు చేపిస్తున్నారు ఆహర్నిశలు అడవుల అభివృద్ధి, వన్యప్రాణుల సంసరక్షణ, మొక్కల పెంపకం చెక్ పోస్టువద్ద ఉండటం పర్యవేక్షన చేస్తున్నారు, కూలిన అడవులు సంరక్షణలో మేడారం,,తాడ్వాయి,వైల్డ్ లేఫ్ అదికారులు, సిబ్బంది కృసిని అటవీశాఖ రాష్ట ఉన్నతాదికారులు అభినందిస్తున్నారు. మేడారం సందర్సించిన సందర్భంగా మంత్రిసీతక్క, కలెక్టర్ దివాకర్ టి ఎస్ ,అదనపు కలెక్టర్ పరశీలించారు ప్రదానరోడ్డు నుంచి మేడారం సమీపం వరకు కూలిన అడవుల పరిరక్షణ చేయడం, ఎల్లవేళల రోడ్డువెండి విదులు నుర్వహిస్తూ, కనిపించడం, ఎండి,వాన అనకుండా పర్యటించడం చూసి అభినందనలు తెలిపుతున్నారు.

## సున్నం రాజయ్యకు ఘన నివాళి

దమ్మపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త:



కామ్రేడ్ సున్నం రాజయ్య 5వ వర్ధంతి స్థానిక సిపిఎం కార్యాలయంలో దొడ్డ లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాజయ్య చిత్రపటానికి మోరంపూడి శ్రీనివాసరావు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జరిగిన సభలో జిల్లా నాయకులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ సున్నం రాజయ్య మూడుసార్లు ఎమ్మెల్యే అయినప్పటికీ ప్రజా సంక్షేమ మే తన సంక్షేమంగా భావించి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ప్రత్యక్షమయ్యే ప్రజా పోరాటాలకు అండదండలు అందించిన వ్యక్తి అని కొనియాడారు. తాను ప్రజా ప్రతినిధిగా తన నియోజకవర్గంలో మౌలిక వసతులు గ్రామ గ్రామాన అందే విధంగా కృషి చేసి నియోజకవర్గ ప్రజలు మన్ననలు పొందారు అని ఏజెన్సీలో గిరిజనులు తాగునీటి కోసం వేసవిలో తునికాకు రేట్లు పెంచాలని బోనస్ సౌకర్యం కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహించిన మహోన్నతమైన వ్యక్తి రాజయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కొలికి పోగు శ్రీనివాసరావు, కొప్పుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




## చీపురుగూడెం హెచ్ఎం హాస్టల్ వార్డెన్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం

- చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులకు ఆదేశం

దమ్మపేట రూరల్ ఆగస్టు 3 ప్రభాతవార్త :



మండల పరిధిలోని చీపురుగూడెం గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల హెచ్ఎం ,వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఉన్నత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం చీపురుగూడెం బాలురు మెనూ ప్రకారం ఆహారం అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆయన సాయంత్రం ఆ పాఠశాలను, హాస్టల్లో తనిఖీ చేశారు. విద్యార్థుల రిజిస్టర్ల లో నమోదైన అవకతవకలను గుర్తించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వంటశాలలో తయారు చేస్తున్న కూరగాయలు, కూరలు, అన్నం పరిశీలించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఎందుకు ఆహారాన్ని అందించడం లేదని ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం కూరగాయలు అందించే కాంట్రాక్టర్ ను రద్దు చేసి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. హాస్టల్ నిర్వహణ సరిగా లేదని అన్ని విషయాలు తనకు తెలుసునని మెరుగుపరుచుకోవాలని సూచించారు. మరోసారి పునరావృతం అయితే అందరిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ లక్ష్యాలను నీరు కార్చవద్దని సిబ్బందిని హెచ్చరించారు. హెచ్ఎం, వార్డెన్ ల పై తక్షణం చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.



## డబుల్ బెడ్ రూమ్‌ల పంపిణీలో బంధువులు, మద్దతుదారులకు కేటాయించుకున్న కాంగ్రెస్

వేములవాడ, ప్రభాతవార్త:



కాంగ్రెస్ నాయకులు డబుల్ బెడ్ రూమ్‌ల పంపిణీలో బంధువులు, మద్దతుదారులకు కేటాయించుకున్నారని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. వేములవాడలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పారదర్శకంగా లేని ఇండ్ల పంపిణీలో ఖచ్చితంగా న్యాయపరమైన పోరాటం చేస్తామని అన్నారు. నిర్మాణం సగంలోనే ఉండగా, కేవలం రానున్న మున్సిపల్ ఓట్ల కోసం మాత్రమే పంపిణీ చేయడం సరైంది కాదని అన్నారు. నిరుపేద ప్రజల పట్ల ప్రేమ, అభిమానం ఉంటే నిర్మాణాలు పూర్తి చేసి ఇచ్చి ఉంటే తాము పూర్తి స్థాయిలో స్వాగతించే వారమని, ఇండ్ల పంపిణీలో పూర్తిగా అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పంపిణీ జరగలేదని అన్నారు. అన్ని సామాజిక వర్గాలకు రిజర్వేషన్ల ఆధారంగా పట్టాల పంపిణీ జరగాల్సి ఉండేదని, అధికారులు కూడా ఇందులో తప్పులు చేశారని, తప్పనిసరిగా దీనిపై సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. నిరుపేదల పక్షాన ఖచ్చితంగా వీటిపై నిలదీస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, జోగిని శంకర్, ముద్రకోల వెంకటేశం, నాయకులు వాసాల శ్రీనివాస్, నీరటి మల్లేశం, కృపాల్, వెంకట్ రెడ్డి, పోతు అనిల్ కుమార్, పర్వేజ్, రాకేష్, సాయి, రఫీక్, దిలీప్ తదితరులున్నారు.

## ఘనంగా నేషనల్ లెవల్ 79వ ఎడిషన్ మ్యూజిక్ అండ్ డాన్స్ ఫెస్టివల్

వేములవాడ, ప్రభాతవార్త.



దక్షిణ కాశీగా పేరుగాంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఓపెన్ స్లాబ్‌లో శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రావణ మాస శివపాద నృత్యనీరాజనం-2025 నృత్య సంగీత ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర సందర్భంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన అతిరథ మహారథ నాట్య గురువులు, కళాకారులు, తల్లిదండ్రులు, బాల కళాకారులు అలంకార ప్రదక్షిణ చేసి శ్రీవారి పాదాలకు నృత్యార్చన చేశారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఆలయ కార్యనిర్వహణ అధికారి (ఈవో) రాధాబాయి హాజరై, కళాకారులను సన్మానించి, అభినందనలు తెలిపారు. ప్రతి ఏడాదిలా, ఈ సారి కూడా శ్రావణ మాసం సందర్భంగా నిర్వహించే ఈ కళా యజ్ఞం భక్తులు, కళా ప్రేమికులు, సందర్శకుల సమక్షంలో విశేషంగా ఆకర్షణగా నిలిచింది.

## రాజన్నను దర్శించుకున్న మహారాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్

వేములవాడ, ప్రభాతవార్త.




వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మహారాష్ట్ర రవాణా కమిషనర్ వివేక్ భీమన్వార్ ఆదివారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది, కమిషనర్‌ను ఆత్మీయంగా స్వాగతించి, ఆలయ విశేషాలు వివరించారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త:




అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ టాస్క్‌పోర్స్ అధికారులు ఆదివారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. స్థానిక ఆంధ్రా, తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఇతర ప్రాంతాల నుండి వస్తున్న, వచ్చి వెళ్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అక్రమ మద్యం, గంజాయి రవాణా నిర్మూలనలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.

## రాజన్న ఆలయంలో పలు విభాగాలను పర్యవేక్షించిన ఈఓ

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని ప్రధాన విభాగాలను ఆలయ ఈఓ రాధాబాయి ఆదివారం పర్యవేక్షించారు. మెయిన్ టెంపుల్, ప్రసాద తయారీ విభాగం, ప్రసాద విక్రయ విభాగం, ప్రొటోకాల్ విభాగం, సెంట్రల్ గోదాం, బుకింగ్ కౌంటర్, ప్రచార శాఖ, భక్తుల సమాచార కేంద్రాల్లో నిర్వహణ తీరును ఆమె సమీక్షించారు. అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రసాదాల తయారీలో ఉపయోగించే పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సెంట్రల్ గోదాంలో సరుకుల నిల్వలు, రిజిస్టర్ల నిర్వహణ, టికెట్ కౌంటర్లలో జరిగే లా వాదేవీలు, సమాచార కేంద్రాల్లో భక్తులు అందే సేవలపై సమీక్షించారు. భక్తుల సమాచార కేంద్రంలోని సిబ్బంది భక్తులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి విభాగంలో రికార్డుల నిర్వహణ సరైన విధంగా కొనసాగించాలని సూచించారు.

# 8న వైరా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సన్నాహక సదస్సు..

**- హాజరు కానున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ**



**కొణిజర్ల ఆగస్టు 03 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా వృద్ధులు,వికలాంగులకు పెన్షన్లు పెంపు చేస్తామని హామీని వెంటనే అమలు చేయాలని ఈ నెల 13న హైదరాబాదులో జరగబోయే మహాగర్జన వికలాంగులు లక్షలాదిగా హాజరుకావాలని పిలుపులో భాగంగా ఆదివారం కొణిజర్ల మండల కేంద్రంలో వికలాంగుల సన్నాహక సమావేశం స్థానిక ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఇలారపు మురళి, ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా నాయకుడు,కొనిజర్ల మండల ఇన్చార్జి బెల్లంకొండ రవి మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు,వైరా నియోజకవర్గ ఇన్చార్జి తురుగంటి అంజయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు పెన్షన్లు ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత అటి హామీని అమలుపరచకుండా వికలాంగులను మోసం చేసిందని, తక్షణమే వికలాంగుల పెన్షన్లు పెంచాలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలనే నినాదంతో ఈ నెల 13న హైదరాబాదులో జరిగే వికలాంగుల మహా గర్జనకు పిలుపునివ్వడం జరిగిందని, ఇట్టి సభకు లక్షలాదిగా వికలాంగుల హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వికలాంగుల పెన్షన్లు 6000 వేలకు పెంచాలని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు ఇతర చేయుత పెన్షన్ దారుల పెన్షన్లన్ని 4,000 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహక మహాసభను ఈనెల 8న వైరానియోజకవర్గ కేంద్రంలో కామిశెట్టి కళ్యాణమండపంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రానున్నారని తెలిపారు. కావున కొనిజర్ల తదితర మండలాల నుండి వందలాదిగా వృద్ధులు, వితంతువులు,వికలాంగులు,ఆస రా,చేయుత పెన్షన్దారులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీహెచ్పీఎస్ బానోత్ సైదులు, పలువురు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ళకు ప్రారంభోత్సవం చేసిన.. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**- వార్త దినపత్రికలో వార్తకు స్పందన**

**- గిరిజన మహిళల్లో చిరునవ్వులు నింపిన ఆదినారాయణ**

**- మౌళిక వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశాలు**

**- ఆలయ అభివృద్ధికి సహకరించాలని గ్రామస్తుల విజ్ఞప్తి**

**- వార్త దినపత్రికకు పలువురు లబ్ధిదారుల కృతజ్ఞతలు**



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 03(ప్రభాతవార్త):**



వార్త

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కోసం గిరిజన మహిళల నిరీక్షణలు

- ఎమ్మెల్యేకు పలుమార్లు విజ్ఞప్తి చేసుకున్నమన్న మహిళలు

- పేదలకు న్యాయం చేయండి



నిరుపేదల సోంతిటి కల సాకారంతో గిరిజన మహిళల్లో చిరునవ్వులు నిండాయి.అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామపంచాయతీ భాస్కరపురం గ్రామంలోని లబ్ధిదారులకు ప్రభుత్వ మంజూరు చేసిన ఇళ్ళు సమస్యపై వార్త దినపత్రికలో... డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కోసం గిరిజనమహిళల నిరీక్షణలు అను శీర్షికతో ప్రచురించిన వార్త శనివారం వెలువడింది.ప్రచురితమైన వార్తకు అశ్వారావుపేట నియోజకవర్గం శాసనసభ్యుడు జారే ఆదినారాయణ స్పందించారు.పేదల ఆత్మగౌరవ గృహజీవన సమస్యపై తక్షణమే చొరవ చేసుకొని.అధికార యంత్రాంగంతోపాటు కాంట్రాక్టర్ను కదిలించి.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళకు ఎమ్మెల్యే ఆదినారాయణ ఆదివారం ప్రారంభోత్స వం చేశారు.ప్రారంభోత్స వ సందర్భంగా నూతన గృహ లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్ళునిర్మాణాల్లో నెలకొన్న మరమ్మతులు వల్ల కొంత ఆలస్యం చోటుచేసుకుందని సాధికారికంగా తెలిపారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు లబ్ధిదారుల్లో సోంతిటి స్థలంవుండి.ఇందిరమ్మ ఇళ్ళు కొట్టుకునే ఆసక్తి ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు ప్రక్రియ అనంతరం... గృహ నిర్మాణంకు స్థలాలు నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించాలనే ప్రక్రియలో ఆలస్యం జరిగిందన్నారు.గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా మిగిలిన ఇళ్ళు నిర్మాణాలు పూర్తి చేయించడానికి.పలు చోట్ల నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం శ్రావణ మాసంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభిస్తుందని.జారే స్పష్టం చేశారు.కొద్ది రోజుల్లోనే విద్యుత్,మంచినీరు,మౌళిక సౌకర్యాలు కల్పిస్తామని.త్వరలోనే సిసి రోడ్డు మంజూరు చేస్తామన్నారు. గృహలబ్ధిదారులు మధ్య వివాదాలకు తావివ్వకుండా బౌండరీలను ఏర్పాటు చేయాలని.మౌళిక సౌకర్యాలు పనులు వేగవంతం చేయాలని.అధికారులను ఆదేశించారు.అనంతరం గ్రామస్తులు గ్రామంలో కొలువైయున్న శ్రీ రాజరాజేశ్వరి సమేత సోమలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని. వినయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.స్నేహితుల దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతికి ఫ్రెండ్షిప్ బ్యాండ్ను చిన్నారులు అలంకరించారు.పలువురు లబ్ధిదారులు వార్త దినపత్రికకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇళ్ళు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐటిడిఎ అధికారులు డిఈ పుసం బాపనయ్య,ఏఈ కలిదిండి సుబ్బరాజు,ఎస్ఐ చంద్రశేఖర్, కాంట్రాక్టర్లు మద్దినేని చలపతిరావు,అఖిల్, కాంగ్రెస్ పార్టీ అన్నపురెడ్డిపల్లి నాయకులు పర్సా వెంకటేశ్వరరావు,దుబ్బాకుల రాము,నేరళ్ల లాలయ్య,మరకాల లక్ష్మారెడ్డి,బోడ పద్మ,మరిదు వేణు,ఎస్కే మహబూబ్ పాష,ఎస్కే గఫర్,ఎస్కే బాజీబాబా,మందాస్ ఎల్లయ్య,చింతం నరసింహారావు,రాచకొండ శ్రీను,మయర శ్రీను,గ్రామస్తులు తేజావత్ రంగా, వస్రాం, బాలాజీ, నవలు ప్రకాష్, రాణి తదితర నాయకులు పాల్గొన్నారు.








## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# అంగ రంగ వైభవంగా జెండారో పండుగ

**తల్లాడ, ఆగస్టు 03, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని రంగంబంజర్ గ్రామంలో ఆదివారం లంబాడీల సాంప్రదాయ ప్రకారంగా జెండారో పండగ అంగ రంగ వైభవంగా జరుపుకున్నారు. ముందుగా మేరమా అడికి పూజలు చేసి, తరువాత శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు బాగా కురవాలని,వంటలు బాగా పండాలని, తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్రం బాగా అభివృద్ధి చెందాలని,. మేరమ్మ యాడికి శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్, రామా నాయక్, శీను నాయక్, శంకర్ నాయక్, నాగేశ్వరావు నాయక్, సైదా నాయక్, ద్వాలి బాయి, శిల్పా బాయి, స్వాతి బాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే కాంగ్రెస్ ప్రభుత్వంతో తాడోపేడో తెలుసుకుంటాం

**- చింతిరాల నాగభూషణం మాదిగ, పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ**



**కామేపల్లి, ఆగష్టు 3 ప్రభాతవార్త:**

పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఈనెల 8న వైరాలో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బోదకాలు, గీత కార్మికులకు రూ.2000 పెన్షన్ ను 4000 వరకు పెంచి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ కామేపల్లి మండల ఇంచార్జ్ చింతిరాల నాగభూషణం మాదిగ,జిల్లా నాయకులు పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ, మండల అధ్యక్షులు పాటిబం డ్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. దివ్యాంగులకు రూ.4000 నుండి రూ.6000 పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న హైదరాబాద్ లో జరుగు చేయూత పెన్షన్ దారు ల మహాగర్జనను విజవంతానికై 8న వైరాలో నిర్వహిస్తున్న స న్నాహక సదస్సు ను విజయ వంతం చేయాలని కోరారు. ఈ మేరకు కామేపల్లి మండలంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడు తూ పద్మశ్రీ మందా కృష్ణ మాది గ నేతృత్వంలో సమాజానికి ఎన్నో ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్లకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పీఎస్ నాయకులు పెరుగు సైదులు, షేక్ పాషా, నేరెళ్ల భాగ్యమ్మ, చేవూరి మంగయ్య, నూనవత్ మంగ్య, వెంకటమ్మ, వీరబోయిన మదారు, బి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు పరామర్శల్లో పాల్గొన్న సీనియర్ మాజీ ఎమ్మెల్యే సండ్ర



పెనుబల్లి, ఆగస్టు 03, ప్రభాతవార్త: వి.యం. బంజర్ కి చెందిన రిటైర్డ్ సి.ఐ జెన్నారెడ్డి నరసింహారెడ్డి సతీమణి విజయ గుండె పోటుతో ఇటీవల మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం ఆమె చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే రిటైర్డ్ ఎంఈఓ కీ.శే. పోలు. నరసింహారావు సతీమణి పోలు నాగమణి మృతి చెందగా ఆమె బౌతిక కాయాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతి చెందటానికి కల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిజ్జారపు పుల్లయ్య మాతృమూర్తి జుజ్జరపు మాణిక్యం మృతి చెందటం తో ఆయన్ను పరమర్శించారు. మండల పరిధిలోని టేకులపల్లి గ్రామానికి చెందిన రాచూరి సత్యం అనారోగ్యం తో ఆదివారం మృతి చెందగా బౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో అయన వెంట మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు మందడపు అశోక్ కుమార్, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ గౌస్, బీఆర్ఎస్ యసి.సెల్ అధ్యక్షులు కోట ప్రభాకర్, బెల్లంకొండ చలపతి రావు, మరకాల చంటి, గోదా శ్రీను, మరకాల మధు, మరీదు చంద్రశేఖర్, చావల వెంకటేశ్వరావు, గడ్డం ప్రభాకర్, చావల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువతపై సోషల్ మీడియా ప్రభావం...

## - సత్సంగం ఆధ్యాత్మిక జీవనానికి ఆక్సిజన్...

## - స్వామి తత్వదానంద మహారాజ్...



సత్తుపల్లి ఆగస్టు 3 ప్రభాతవార్త : యువత పెడదోవ పట్టకుండా వారిని సక్రమ మార్గంలో నడపటానికి స్వామి వివేకానంద బోధనలు ఎంతగానో దోహదపడతాయని హైదరాబాద్ రామకృష్ణ మఠం స్వామీజీ తత్వదానంద మహారాజ్ వివరించారు.సత్తుపల్ల పట్టణ శివారులో గల హ్యూమన్ ఎక్సలెన్స్ భవనం( వివేకానంద ప్రాంగణం) లో ఆదివారం జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మంచి ఆలోచనలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, తాగి తందనాలు ఆడటానికి బదులు సమయాన్ని సత్కర్మలకు ఉపయోగించాలని సూచించారు. తనను తాను తెలుసుకొని నలుగురికి ఉపయోగపడడానికి ఆధ్యాత్మిక చింతన, దైవభక్తి అవసరమన్నారు. సత్సంగం ఆధ్యాత్మిక జీవనానికి ఆక్సిజన్ లాంటిదని, సత్సంగం ద్వారా ఆత్మను ఉత్తేజ పరచడం, ఆనందం ,సంతృప్తి ,ప్రశాంతత లభిస్తుందని తత్వదానంద మహారాజ్ అన్నారు. ప్రస్తుత సమాజంలో మనిషికి శీల సంపద ఎంతో అవసరం అని, సత్సంగం ఆత్మను ఉత్తేజ పరుస్తుందని,మనలోని ఒంటరితనాన్ని పోగోడుతు ప్రశాంతతను కలిగిస్తుంది అని వివరించారు. అన్ని మతాల సారాంశం ఆధ్యాత్మిక జీవనం, తోటి వారికి సహాయం చేయడమే అన్నారు. కార్యక్రమానికి ముందు భగవంతున మనన ,స్మరణ, ధ్యానము, భజన కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ భావ ప్రచార పరిషత్ తెలంగాణ మాజీ కన్వీనర్ సూర్య ప్రకాష్, యూవ ప్రచార పరిషత్ ఉపకన్వీనర్ పవన్ , ఖమ్మం జిల్లా కన్వీనర్ కే ఎస్ పి రాయ్ , రామకృష్ణ సేవా సమితి సత్తుపల్లి నిర్వాహకులు చీకటి శ్రీనివాసరావు, చల్లగుల్ల శ్రీనివాస్, చల్లగుండ్ల అప్పారావు, గట్టే వాసు, కూసంపూడి శ్రీనివాసరావు, పసుపులేటి నాగేశ్వరరావు, ఆధ్యాత్మిక సంస్థలు, విద్యాసంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

# తాతినేని వారి వివాహ వేడుకలకు హాజరైన డాక్టర్ మట్టా...

సత్తుపల్లి ఆగస్టు 3 ప్రభాతవార్త : సత్తుపల్లి మండలంగంగారం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శి, తాతినేని వేణు కుమార్తె వివాహ వేడుకలు ఆదివారం గంగారం వాసు గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకట్రామి రెడ్డి, దమ్మపేట మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దమ్మపేట మాజీ సొసైటీ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, మాజీఆత్మ కమిటీ ఛైర్మన్



కె.వి,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయుకులు, కోలగాని చెన్నారావు,గ్రామ కాంగ్రెస్ నాయుకులు, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ముమ్మరంగా వాహన తనిఖీలు

ప్రభాతవార్త వాజేడు :



మావోయిస్టు వారోత్సవాల చివరి రోజు సందర్భంగా పేరూరు పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో సరిహద్దు ప్రాంతాలైన దుబ్బగూడెం, కడేకల్ గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహించి విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వాహన పత్రాలతో పాటు అనుమానితుల ఫింగర్ ప్రింట్స్ ను కూడా తీసుకున్నారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త లో భాగం గా పోలీసులు రోడ్లను కల్వర్టు లను పరిశీలించారు. జూలై 28 నుండి ఆగస్టు 3 వ తేదీ వరకు మావోయిస్ట్ వారోత్సవాల నేపధ్యంలో ఆఖరి రోజు కావడంతో మరింత పటిష్టంగా తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సివిల్ మరియు పేరూరు సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో సి.సి. కెమెరాలను ప్రారంభించిన ఎస్ఐ



గోవిందరావుపేట ప్రభాతవార్త: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రిచవచ్చుని ఎస్.ఐ. అచ్చు కమలాకర్ అన్నారు. పై అధికారుల ఆదేశానుసారం ఎస్.ఐ. సూచన మేరకు, గోవిందరావుపేట మండల కేంద్రంలో వ్యాపారులు శ్రీనివాస్, బాలాజీ ఫర్టిలైజర్స్ , రమణ, వంశీ ఫర్టిలైజర్స్ షాపు లో ఏర్పాటు చేసిన సీ.సీ. కెమెరాలను ఆదివారం ఎస్సై ప్రారంభించారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, మండలంలో నేర నియంత్రణ కొరకు వ్యాపారస్తులు కెమెరాలు పెట్టుకోవాలని,వారి షాపు పరిసరాలు కనిపించేలా , కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని, తెలిపారు, నేరాలను పరిష్కరించడంలో సీసీ కెమెరాలో, నమోదయిన దృశ్యాల ఆధారంగా నేరస్తులను గుర్తించడంతో పాటు, నేరం జరిగిన తీరును తెలుసుకోవడం సులభమవుతోంది అని అన్నారు. అదేవిధంగా చల్వాయి గ్రామంలో వ్యాపారస్తులందరూ తప్పకుండా తమ షాపుల ముందు సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పసర ఎస్.ఐ.కృతజ్ఞతలు తెలియజేశారు.




# మాజీ జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ పరామర్శలు

కల్లూరు, ఆగస్టు 03, ప్రభాతవార్త:



కల్లూరు మండలం ముచ్చవరం గ్రామ మాజీ సర్పంచ్ గంగవరపు శ్రీను తండ్రి గంగవరపు సూర్యనారాయణ దశదినకర్మకు మాజీ జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ప్రెసిడెంట్ సరాబు వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ మాన్సింగ్ , దేవభక్తుని వీరరాఘవ చౌదరి , వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే కల్లూరు మండలం లింగాల గ్రామం నందు జూపూడి సామేలు దశదినకర్మకు హాజరై మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులైన మాజీ ఎంపీటీసీ వేము కృష్ణ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# ఖాదర్ బాబాను పరామర్శించిన టీయూడబ్ల్యూజే, ఐజేయు, నాయకులు...

సత్తుపల్లి ఆగస్టు3 ప్రభాతవార్త :



సత్తుపల్లి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన సీనియర్ జర్నలిస్టు టీయూడబ్ల్యూజే,ఐ జె యు, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్ బాబా మాతృమూర్తి షేక్ వలియాన్ బి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టీయూడబ్ల్యూజే,ఐజేయు, రాష్ట్ర, జిల్లా, నాయకులుసత్తుపల్లిలో ఖాదర్ బాబా నివాస గృహానికి ఆదివారం వచ్చి మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, తీవ్ర విచారం వ్యక్తం చేసి ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ్ నారాయణ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ , జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు , జిల్లా కార్యదర్శి మైస పాపారావు , ఖమ్మం నగర అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్ , నంచర్ల జనార్ధన చారి తదితరులు ఉన్నారు.

## జీళ్ళచెరువులో వైభవంగా బోనాల జాతర

కూసుమంచి, ఆగస్టు 3 (ప్రభాతవార్త) :





శ్రావణమాసం సందర్భంగా గ్రామాలలో బోనాల జాతర వైభవంగా కొనసాగుతుంది. ఈ క్రమంలో ఆదివారం కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో బోనాల జాతర వేడుకలా జరిగింది. శ్రావణమాసం రెండవ ఆదివారం ఊరంతా పండుగ చేశారు. మహిళలు బోనాలతో గ్రామంలో ర్యాలీగా ముత్యాలమ్మ గుడి వరకు వెళ్ళారు. డీజే, డప్పుల దరువుతో మహిళలు డ్యాన్స్ లతో సందడి చేశారు. ముందుగా బోడ్రాయి వద్ద బోనాలు చెల్లించిన మహిళలు, ఆ తరువాత ముత్యాలమ్మకు బోనాలు చెల్లించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఏడాది ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ ఏడాది పంటలు మంచిగా పండాలని, పశు సంపద పెరగాలని కోరుకున్నారు. చిన్నారులు కేరింతలతో ఆలయప్రాంగణం అంతా సందడి నెలకొంది.




## ఆర్యవైశ్యులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి

### - జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రావు వెల్లడి

నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త :

ఆర్యవైశ్యులు రాజకీయంగా చైతన్యవంతులు కావలసిన అవసరం ఎంతో ఉందని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రావు వెల్లడించారు. ఆర్యవైశ్యులు రాజకీయ, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార రంగాలలో రాణిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన చెప్పారు. ఆర్యవైశ్య మహాసభ పాలేరు నియోజకవర్గ స్థాయి రాజకీయ చైతన్య సదస్సు ఆదివారం నేలకొండపల్లి లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం నందు స్థానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం, వర్తక సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు ఆధ్వర్యంలో విజయవంతమైంది. తొలుత ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత అయిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వల చేసారు. ఈ సదస్సుకు జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ రంగా హనుమంతరావు అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీ నుంచి మన ఆర్యవైశ్యులకు టికెట్ వచ్చిన అందరం కలిసి ఐక్యంగా ఆవ్యక్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయ నచెప్పారు. ఆర్యవైశ్యులు సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని ఆయన చెప్పారు. ఆర్యవైశ్యులు ప్రతి నిత్యం ప్రజలతో సన్నిహితంగా ఉంటూ పేద ప్రజల కోసం కష్టపడి పనిచేయాలని ఆయన అన్నారు. ఆర్యవైశ్య కులస్తుల లోని పేదలకు ప్రభుత్వ పథకాలు ఎవరికైనా అందని వారు ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే ఆనియోజకవర్గ స్థాయిలో ఉన్నటు వంటి నాయకులతో మాట్లాడి ప్రభుత్వ పథకాలు అందే విధంగా తన వంతు న్యాయం చేస్తానని ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గం లోని పేద ఆర్యవైశ్యులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు తదితర ప్రభుత్వ పథకాల విషయమై స్థానిక పాలేరు శాసనసభ్యులు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రావు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ రంగా హనుమంతరావు, ఇతర అతిథులను, ఆర్యవైశ్య ప్రముఖులను స్థానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం, వర్తక సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు శాలువాలు కప్పి బొకేలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి పసుమర్తి వెంకటేశ్వరరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, జిల్లా ముఖ్య సమన్వయకర్త చారుగుండ్ల నరసింహమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి పాల్వాయి సీతారామారావు, పొలిటికల్ కో చైర్మన్ మాటూరి సుబ్రమణ్యం, నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, కూసుమంచి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వేముల శ్రీనివాస్, తిరుమలాయపాలెం మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆమంచి దయాకర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు గెల్లా జగన్ మోహనరావు, శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్, నేలకొండపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, ఆచార్లగూడెం గ్రామ మాజీ సర్పంచ్ రేగూరి శ్రవణ్ కుమార్, చెన్నారం పీఏసీఎస్ అధ్యక్షుడు వందనపు నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు కొత్త రమేష్, బోనగిరి కిరణ్, కొత్తా రాణి, తెల్లాకుల జయశ్రీ, కొత్త కరుణ, ఖాజా చక్రధరరావు తదితరులు పాల్గొన్నారు.



# మల్లేపల్లిలో పడకేసిన పారిశుద్ధ్యం..

- ఫాగింగ్ చేయరు.. బ్లీచింగ్ చల్లరు..
- గ్రామంలో ఎక్కడి చెత్త అక్కడే..
- రహదారులన్నీ పిచ్చిమొక్కలతో దర్శనం
- రెండునెలలుగా పత్తా లేని చెత్త ట్రాక్టర్
- డంపింగ్ యార్డ్ తలపిస్తున్న గ్రామశివార్లు
- నిమ్మకు నీరెత్తినట్లు పంచాయతీ కార్యదర్శి
- చుట్టపు చూపుగా విధులకు హాజరు..
- మధ్యాహ్నానికే కంటికి కనిపిస్తే ఒట్టు
- పట్టించుకోని ఎంపీడీవో, ప్రత్యేకాధికారి

కూసుమంచి, ఆగస్టు 3 (ప్రభాతవార్త) :










తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన పేరిట అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలందరి శ్రేయస్సే లక్ష్యంగా పాలన అందిస్తుంటే గ్రామీణ స్థాయిలో కొంతమంది ఉద్యోగుల తీరుతో అది అభాసుపాలవుతుంది. అందులో మొదటి వరుసలో మల్లేపల్లి పంచాయతీ కార్యదర్శి ఉంన్నాడటంలో సందేహమే లేదు. పంచాయతీ కార్యదర్శి గ్రామంలో పారిశుధ్యంపై ప్రత్యేక చొరవచూపి ప్రజారోగ్యం కాపాడాల్సింన సోయి మరిచి, తన ఇష్టారాజ్యంగా విధులకు దుమ్మా కొడుతున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అసలు పంచాయతీ కార్యదర్శికి గ్రామంలో అంతర్గత రహదారుపై అవగాహనే లేదంటే నమ్మలేని నిజం. గ్రామంలోని వీధులలో పెరిగిన పిచ్చిమొక్కలు, పూడిపోయిన సైడ్ డ్రైన్లు, చేతిపంపుల వద్ద చెత్తాచెదారమే ఇందుకు చక్కటి తార్కాణం. పంచాయతీ కార్యదర్శి ఉదాసీన వ్యవహారంతో విసుగు చెందిన గ్రామస్తులు స్వతహాగా తామే గ్రామంలోని తమ నివాసాల ఎదురుగా ఉన్న రోడ్లవెంట పిచ్చిచెట్లు, కంపచెట్లు, సైడు కాల్వలలోని పూడికను తీసుకుంటున్నామని వాపోతున్నారు. వీధిదీపాలు వెలగక 12 నెలలు..గ్రామంలోని కొన్ని వీధులలో వీధిదీపాలు వెలగక సుమారు 12నెలలు అవుతుందని, పిచ్చిచెట్లు తొలగించే నాథుడే లేడని వాపోతున్నారు. పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లను సద్వినియోగం చేసుకోవడంలో పంచయతీ కార్యదర్శి బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాడని ముక్తకంఠంతో వాపోతున్నారు. సిబ్బంది ఉన్నా వారితో పనిచేయించడంలేదని, అందువల్లే తమ వీధి అధ:పతాళానికి చేరిందని ఆ ఏరియా ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇటీవల కాలంలో తమ ఇంటిపన్ను కూడా రూ.600 చెల్లించినా తమ ఇంటి వద్ద స్తంభానికి దీపం వెలిగించే చిత్తశుద్ధి పంచాయతీ కార్యదర్శికి లేదా..? అని ప్రశ్నిస్తున్నారు. పట్టించుకోని ఎంపీడీవో, ప్రత్యేకాధికారులు..మండలకేంద్రానికి కూతవేటు దూరంలోనే ఉన్న మల్లేపల్లిలోనే పంచాయతీ కార్యదర్శి విధులపట్ల అలసత్వం పట్ల చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తేటతెల్లం అవుతుంది. గ్రామపంచాయతీ కార్యదర్శి అసలు విధులకు ఎప్పుడు వస్తున్నాడు...? ఎప్పుడు వెళుతున్నాడనే కనీస పట్టింపు లేకపోయేసరికి గ్రామ కార్యదర్శి ఆడిందే ఆట...పాడిందే పాటగా కొనసాగుతుంది. గ్రామపంచాయతీకి కేటాయించిన ప్రత్యేకాధికారి కనీసం అటు కన్నెత్తి చూడకపోవడం, ఏదైనా సంతకాలు, తదితరాలకోసం కార్యదర్శి స్వయంగా ఫోన్ చేసుకుని తాను ఎక్కడ ఉంటే అక్కడకు వెళ్లి పనికానిచ్చుకుని రావడం పరిపాటిగా మారింది. తక్షణమే కలెక్టర్ చర్యలు తీసుకోవాలి..ప్రస్తుతం వర్షాకాలం సీజన్ నడుస్తున్న తరుణంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం లేకపోలేదు. కాలం కలిసిరాక వ్యాధులు, విషజ్వరాలు వ్యాపిస్తే ప్రజారోగ్యం ప్రభావితం అయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులు పంచయతీని సందర్శించి, కార్యదర్శి ఉదాసీన వైఖరిపై చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు కోరుతున్నారు.



# రాణా పీఠం... నాయకుల చుట్టూ ప్ర'దక్షిణం'

**- పొలిటికల్ చేతుల్లోనే పోస్టింగ్‌లు...**

**- 'ఎస్‌హెచ్'వో కావాలంటే ఆశీర్వాదం తప్పనిసరి**

**- అసలైన అర్హుల పరిస్థితి ఏంటి..?**

**- ఇచ్చింది సంపాదించుకునేలోపే ఏసీబీ దాడులు**

**- ఫిర్యాదు చేయాలంటే జంకుతున్న జనం..!!**

**- గతంలో జరిగినట్లే ఇప్పుడు కాపబులిటీ ప్రకారమే పోస్టింగ్‌లు ఇవ్వాలి**

**- ఉన్నతాధికారుల చేతుల్లో పోస్టింగ్ అవకాశం ఇవ్వాలి...**

**- అప్పుడే అసలైన అర్హులకు న్యాయం...**

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 3 – ప్రభాతవార్త:** "పదవులు కావాలన్నా... ప్రమోషన్లు, బదిలీలు కావాలన్నా.. రాజకీయంగా ఎదగాలన్నా.. మంచి పోస్టింగ్ కావాలన్నా ఇలా దేనికైనా సరే లంచం ఇచ్చుకుంటే చాలు ఖచ్చితంగా... ఉన్నతాధికారుల ఆశీర్వాదం వారిపై ఉంటుంది... విధి నిర్వహణలో తాను ఉద్యోగోన్నతి పొందాలంటే పై అధికారులను ప్రసన్నం చేసుకోవాల్సిందే... అయితే ఇవన్నీ రాజకీయ నాయకులు, ప్రభుత్వ అన్ని శాఖల్లో జరిగేవి... కానీ ఇప్పుడేంటే ఇందుకు విరుద్ధంగా జరుగుతోందని అనుకుంటున్నారా... అదేనండి ఇప్పుడు అన్ని శాఖలతో పాటు పోలీస్ శాఖలో కూడా ఇదే తంతు కొనసాగుతోంది. రాణా పీఠం కావాలంటే ఖచ్చితంగా ప్ర'దక్షిణం' చేయాల్సిందే అంటూ కొంతమంది అధికారులు నిరూపిస్తున్నారు. సరైన అనుభవం లేక, పూర్తి అవగాహన రాక పోస్టింగ్ కోసం డబ్బులు కట్టి పదవులు తెచ్చుకొని తికమక పడుతూ ప్రజలకు సరైన న్యాయం చేయకుండా ధనార్జనే ధ్యేయంగా విధులు నిర్వహిస్తూ ఏసీబీ వలలో చిక్కుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయంటూ ప్రజలు చెప్పుకుంటున్నారు. అయితే అనుభవం ఉండి, సీనియార్టీ ప్రకారం జాబితాలో తర్వాత పేరు వారిది ఉన్నా కానీ, నీతి నిజాయితీగా విదులు నిర్వహిస్తున్నా కానీ, వారు డబ్బులు ఇచ్చుకోలేని స్థితిలో ఉన్న వారికి తీరని అన్యాయం జరుగుతోందని, డబ్బులు కట్టి పోస్టింగ్ తెచ్చుకున్న వారి కారణంగా అసలైన అర్హులకు తీరని అన్యాయం జరుగుతోందని కిందిస్థాయి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**– రాణా పీఠం... నాయకుల చుట్టూ ప్ర'దక్షిణం'...**

ఎన్ని రోజులు కింది స్థాయి సిబ్బంది, అధికారులుగా ఉంటాం... మనం కూడా ఉన్నతాధికారులు అయితే చాలు... అందిన కాడికి దోచుకోవచ్చు... ఆ రాణా పీఠం మనదే అవుతుంది... అప్పుడు అందరూ మనం చెప్పినట్లే వింటారు... అనుకుంటున్నారో ఏమో తెలియదు కానీ కొంత మంది కిందిస్థాయి అధికారులు రాణాలో పీఠం కోసం కాసులు కురిపిస్తున్నట్లు తెలుస్తోంది. దీని కోసం రాజకీయ నాయకుల చుట్టూ ప్ర'దక్షిణం' చేసుకుంటూ వారితో మంచివారు అనిపించుకోవడానికి నానా పనులు చేస్తున్నారని ఆరోపణలు కూడా లేకపోలేదు. ఆ నాయకులను ప్రసన్నం చేసుకుంటే వారి చాలు ఇక తమకు ఖచ్చితంగా ఎస్‌హెచ్‌వో పోస్టింగ్ వచ్చినట్లే. అందుకే చాలా వరకు కిందిస్థాయి అధికారులు అందినకాడికి దోచుకునే ప్రయత్నంలో పడ్డారని ప్రజలు చర్చించుకుంటున్నారు. రాజకీయ నాయకుల ఆశీర్వాదం కోసం వారి చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ వారిని ప్రసన్నం చేసుకొని తమకు నచ్చిన రాణాలో పీఠం దక్కించుకునే పనిలో పడ్డారు. పోలీస్ శాఖలో కుర్చీలాట కోసం పోటీలు పడుతున్నట్లు ప్రస్తుత పరిస్థితులను బట్టి అవగతమవుతోంది.

కనిపించే మూడు సింహాలు చట్టానికి, న్యాయానికి, ధర్మానికి ప్రతీకలు అయితే కనపడని నాలుగో సింహమేరా ఈ పోలీస్... అంటూ సినిమాలో పవర్‌ఫుల్ డైలాగ్ అందరికీ తెలిసిందే. అంటే పోలీస్ అంటే సింహాలాంటి వారు అని తెలుస్తోంది. అయితే ఇప్పుడున్న కొంత మంది అధికారులు పోస్టు కోసం తమ విలువలను సైతం అంగట్లో అమ్ముకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. తప్పు చేసిన వారిని శిక్షించి వారిని సన్మార్గంలో నడిపిస్తూ... ప్రజలకు న్యాయం చేసి వారి సమస్యలను పరిష్కరించే స్థానంలో ఉన్న ఖాకీలు ఇప్పుడు పీఠం కోసం, పదవుల కోసం, పదోన్నతి కోసం తమ విలువలకు భంగం కలిగేలా ప్రవర్తిస్తున్నారంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. పోలీస్‌శాఖ అంటే అందరికి హడల్... పోలీసులు వస్తున్నారంటే దొంగలైనా సరే భయపడక తప్పదు...అలాంటివి కొంతమంది ఇలాంటి అధికారుల కారణంగా నిజాయితీగా పనిచేసే వారికి సైతం మచ్చ పడుతోందని చెప్పక తప్పడం లేదు.

**– ఇచ్చింది సంపాదించుకునేలోపే ఏసీబీ దాడులు**

రాణాలో పీఠం కావాలంటే నాయకులు అడిగినంత ఇచ్చుకుంటే చాలు ఖచ్చితంగా వారికి ఆ పీఠం దక్కుతుంది. అయితే బాధ్యతలు చేపట్టిన తర్వాత తాము పెట్టిన పెట్టుబడి, ఇచ్చిన సొమ్ము మొత్తం తిరిగి సంపాదించుకోవాలనే ఆశతో కొంతమంది అవినీతి అధికారులు ధనార్జనే ధ్యేయంగా వసూళ్ల పరంపర కొనసాగిస్తున్నారు. అయితే వారు అక్రమ సంపాదనపై మోజు పెట్టుకొని సంపాదించుకుంటూ ఏసీబీ వలలో చిక్కుతున్నారు. ఖచ్చితంగా తాము ఇచ్చింది సంపాదించుకోవాలనుకునే లోపే ఏసీబీ అధికారులకు పట్టుబడుతున్న సంఘటనలు ప్రస్తుతం అనేకం వినిపిస్తున్నాయి. అక్రమ మార్గంలో పోస్టింగ్ సంపాదించుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కొంతమంది అధికారుల కారణంగా అసలైన అర్హులైన అధికారులు, సీనియార్టీ కలిగిన, ఎన్నో ఏళ్లుగా ఒకే స్థానంలో ఉండి పదోన్నతి కోసం నిరీక్షిస్తున్న అధికారులకు మాత్రం తీరని అన్యాయం జరుగుతోందని పోలీస్‌శాఖలో కిందిస్థాయి సిబ్బంది చర్చించుకుంటున్నారు.

**– ఫిర్యాదు చేయాలంటే జంకుతున్న జనం..!!**

ప్రస్తుతం పోలీస్‌శాఖలో కొంత మంది అవినీతి అధికారుల తీరు చూసిన తర్వాత అసలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలంటేనే జనం జంకుతున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కితేనే డబ్బులు ఇచ్చుకోవాల్సి వస్తోందని, తమ వైపు న్యాయం ఉన్నా కానీ, ప్రత్యర్థి నుంచి డబ్బులు గుంజి వారికి వత్తాసు పలుకుతూ అసలైన బాధితులకు అన్యాయం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. విచారణ సమయంలో కూడా డబ్బులు ఇచ్చిన వారి వైపు మొగ్గు చూపుతూ తమకు నచ్చినట్లుగా నివేదికలు తయారు చేసుకుంటున్నారని, తమకు అన్యాయం జరిగినా కానీ తాము ఇచ్చుకునే స్థితిలో లేమని చెప్పినా వారు వినిపించుకోకుండా వారు అడిగినంత ఇస్తే ఖచ్చితంగా న్యాయం చేస్తామంటూ బేరసారాలు ఆడుతున్నారని బాధితులు చెప్తున్నారు. అసలు తమకు న్యాయం చేయాలంటే డబ్బులు ఎందుకు ఇవ్వాలని అడిగితే అర్థం పర్థం లేని సెక్షన్లు చెప్పూ కేసు నమోదు చేసి జైలులో వేస్తామంటూ బెదిరిస్తున్నారని కూడా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా బాస్ స్పందించి రాణాల్లో పీఠం కోసం నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేసి ముడుపులు ఇచ్చి ప్రమోషన్ తెచ్చుకున్న వారిని గుర్తించి వాటిని వెంటనే రద్దు చేయాలని, అసలైన సీనియార్టీ కలిగిన అధికారులకు ప్రమోషన్లు దక్కేలా చర్యలు తీసుకోవాలని, పోలీస్‌శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని కిందిస్థాయి సిబ్బంది కోరుకుంటున్నారు.

**– పొలిటికల్ చేతుల్లోనే పోస్టింగ్‌లు...**

ఏ పోస్టుకైనా సరే ఖచ్చితంగా అర్హత ఉంటేనే ఆ పోస్టు ఇస్తారు. అందుకోసమే కదా పోలీస్ శాఖలో కింది స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతస్థాయి అధికారుల వరకు పోస్టుల భర్తీ కోసం వారు పలు రకాల పరీక్షలు పెట్టి ఆ తర్వాత అర్హులైన వారిని ఎంపిక చేస్తారు. అలానే పదోన్నతుల విషయంలో కూడా ఖచ్చితంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో సదరు అధికారి కాపబులిటీని బట్టి, పోలీస్‌శాఖలో తన సత్ప్రవర్తన, విధి నిర్వహణ, కేసుల పరిష్కారంలో తీసుకున్న నిర్ణయాలు ఇలా అన్ని కోణాల్లో పూర్తి అధ్యయనం చేసిన తర్వాతనే పోస్టింగ్‌లు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు డ్యూటీలు సరిగా చేసినా చేయకపోయినా కానీ డబ్బులు పెట్టి పోస్టింగ్‌లు కొనుక్కుంటున్నారనే ఆరోపణలు లేకపోలేదు. గత ప్రభుత్వాల్లో కేవలం ఆఫీసర్ల చేతుల్లోనే పోస్టింగ్‌లు ఉండేవి. కానీ ప్రస్తుతం పొలిటికల్ చేతుల్లోకి రావడంతో ఎలాంటి పెర్ఫార్మెన్స్ లేకపోయినా కానీ పోస్టింగ్‌లు ఇచ్చేస్తున్నారు. గతంలో జరిగినట్టు ఇప్పుడు కూడా పోస్టింగ్‌ల పరంపర కొనసాగితే పోలీస్‌శాఖకు మంచి జరుగుతుందని కిందిస్థాయి సిబ్బంది కోరుకుంటున్నారు.

# ప్రపంచ తెలుగు మహాసభలో గద్దర్‌కు పూర్ణకుంభ పురస్కారం

**మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్**

**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 3 ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకంగా జరగనున్న ప్రపంచ తెలుగు మహాసభల్లో తెలంగాణలోని గద్దర్ కు పూర్ణకుంభ పురస్కారాన్ని అందజేస్తామని మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ వెల్లడించారు. ఆదివారం ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఆంధ్ర సారస్వత పరిషత్, వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో మూడో ప్రపంచ తెలుగు మహాసభల సన్నాహక సమావేశం కవి సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వెయ్యి మందికి పైగా కవులు తెలుగు భాషకు నీరాజనం పలుకుతారని తెలిపారు నందమూరి తారక రామారావు వేదిక ద్వారా మహాకవులకు పూర్ణకుంభ పురస్కారాలు అందజేస్తామన్నారు సినారె దాశరథి గద్దర్ కుటుంబాలకు ఈ పురస్కారాలు అందజేస్తామన్నారు ప్రభుత్వ ప్రమేయం లేకుండా పరిషత్ ఆధ్వర్యంలో తెలుగు మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు తెలుగు






అధికార భాష అయినప్పటికీ ప్రజల మమకార భాషని అమ్మబడి భాషని అని తెలిపారు జనవరిలో మూడు రోజులపాటు జరిగే తెలుగు తల్లి పల్లకి మోస్తూ ఈ మహాసభలు జరుగుతాయి అన్నారు ఖమ్మం నుండి 300 మంది కవులు పాల్గొంటారని ఆయన వివరించారు 70 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు తెలుగు కుంభమేళాగా ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతాయని ఆయన వివరించారు పోలీసులంటే కఠినాత్ములు కారని వారిలో ఉంటుందన్నారు ఈ సందర్భంగా అమ్మ నన్ను తిట్టితే అమ్మ నన్ను కొట్టితే అమ్మ ఎంత బాధపడేదో గజల్ రూపంలో ఆయన వివరించి హత్తుకున్నారు ఆంధ్రాలో తమ దూలాలు ఉన్నాయని మా మూలాలు తెలంగాణ నల్గొండలో ఉన్నాయన్నారు సినారె తనను మెచ్చుకునేవాడని గజల్ మానస పుత్రుడని పొగిడాడని ఆయన వివరించారు అతనిపై నేటికీ గురుభక్తిని ప్రదర్శిస్తానని తెలిపారు. తాను హ్యూమనిస్ట్ నని మొదట నేను కమ్యూనిస్టునని పేర్కొన్నారు సినారె గజల్స్ నన్ను కదిలించాలని ప్రతి ఒక్కరూ తెలుగు భాష వికాసానికి పాటుపడాలన్నారు అందర్నీ ప్రేమతో పలకరించు మరల ఏ దారిన వస్తావో రావో అనే గజల్ వినిపించి ప్రేక్షకులను రంజింపజేశారు. ప్రపంచ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. 47 ఏళ్లుగా గాయకుడిగా అనుభవం ఉందని, 150 భాషల్లో తన గజల్లను చాలా దేశాల్లో వినిపించానని ఆయన పేర్కొన్నారు చివరగా ఒక కవితను వినిపించి అలరించారు . ముందుగా జరిగిన కవి సమ్మేళనంలో 40 మంది కవులు కవిత గానం చేశారు. ఈ సభకు నంది అవార్డు గ్రహీత సాధనాల వెంకటస్వామి నాయుడు అధ్యక్షత వహించగా దేశిని విజయ్ కుమార్ రచించిన మానవత్వం కోసం పుస్తకాన్ని కాంతేశ్వర రచించిన అంతర్జాలా పుస్తకాలను గజల్ శ్రీనివాస్ ఆవిష్కరించారు బుక్కా సత్యనారాయణ తోట సుభాషిని నామ పురుషోత్తం లెనిన్ శ్రీనివాస్ రాజేష్ పాల్గొన్నారు